RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 358 బుధవారం 30 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మా వ్యూహాలు మాకు ఉన్నాయని కాంగ్రెస్ చెప్పింది



2 లో

తలసాని శ్రీనివాస్ యాదవ్

కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎలా అమలు చేస్తారని అప్పుడే తాము ప్రశ్నిస్తే, తమ వ్యూహాలు తమకు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు బదులిచ్చారు

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శ

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌ల పైకి నెడుతున్నారని ఆగ్రహం

కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణ

## మున్సిపల్ శాఖపై సీఎం సమీక్ష

- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు
- హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు
- కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు



కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ - మిగతా 2 లో

## ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

- పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని భట్టి చెప్పారు
- రాష్ట్ర ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సీఎం చెప్పారని గుర్తు చేశారు
- రూ. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేదన్నారు
- పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యరంగానికి రూ.5950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో 11482 కోట్లు ఖర్చు చేసిందన్నారు



పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తాండూర్, పెద్దేముల్, మున్సిపల్‌లకు సంబంధించిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం - మిగతా 2 లో

## 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్



తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న నాగార్జునసాగర్ జలాశయం క్రస్ట్‌గేట్లు నేడు తెరుచుకున్నాయి. 18 సంవత్సరాల తర్వాత నెల ముందుగానే సాగర్ నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ సాగర్ నుంచి క్రస్ట్? గేట్లు ఎత్తి నీటిని - మిగతా 2 లో

- 26 గేట్లు ఎత్తి నీరు విడుదల
- నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన మంత్రులు
- 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్ జలాశయం
- ప్రస్తుతం 587.60 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న నాగార్జునసాగర్ జలాశయం క్రస్ట్‌గేట్లు తెరుచుకున్నాయి

## మాది భారత్ అని పీవోకేలోని ప్రజలు చెప్పే రోజు తప్పక వస్తుంది

- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్న రక్షణ మంత్రి!
- పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులు హతం
- దేశ భద్రత విషయంలో మన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని విపక్షాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు
- 1962, 71 యుద్ధాల్లో విపక్షంలో ఉన్నప్పుడు తాము నిర్మాణాత్మక పాత్ర పోషించామని రాజ్‌నాథ్ చెప్పారు
- తమది కూడా భారత్ అని పీవోకేలోని ప్రజలు పలికే రోజు తప్పక వస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు
- రాజ్యసభలో తెలిపిన రాజ్‌నాథ్ సింగ్



ఆపరేషన్ సిందూర్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. దాయాది దేశం మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే ఆపరేషన్ - మిగతా 2 లో

## కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులుంటే పహల్గాంలో ఉగ్రదాడి ఎలా జరిగింది?



పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిదని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. జమ్ము కశ్మీర్?లో సాధారణ పరిస్థితులు నెలకొంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని అడిగారు. 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడిన ఆమె కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించారు. "టీఆర్ఎఫ్ అనేది కొత్తగా రాలేదు. కశ్మీర్‌లో పలుచోట్ల దాడులు చేసింది. 2024లో టీఆర్ఎఫ్ దాడిలో 9 మంది చనిపోయారు, అనేకమంది గాయపడ్డారు. టీఆర్ఎఫ్ వరుసగా దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తున్నట్లు? పహల్గాం ఉగ్ర దాడి మన నిఘా సంస్థల వైఫల్యం కాదా? పహల్గాం ఉగ్ర దాడి బాధ్యత ఎవరిది? హోంమంత్రి లేదా ఐబీ చీఫ్ - మిగతా 2 లో

- కేంద్రంపై ప్రియాంక ప్రశ్నల వర్షం
- పహల్గాం ఉగ్ర దాడి మన నిఘా సంస్థల వైఫల్యం కాదా?
- పహల్గాం ఉగ్ర దాడి బాధ్యత ఎవరిది?
- నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడం కాదు.. బాధ్యత అన్న ప్రియాంక గాంధీ
- కాల్పుల విరమణ ప్రకటన ట్రంప్ చేయడం ప్రధానమంత్రి బాధ్యతారాహిత్యమన్న ఎంపీ
- గతం గురించి మాట్లాడుతున్న వారు ప్రస్తుతం జరుగుతున్న వాటికి సమాధానం చెప్పడంలేదని విమర్శ



## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

- సింగపూర్‌లో సీఎం చంద్రబాబు 3వ రోజు
- 10కి పైగా సమావేశాల్లో పాల్గొని చర్చలు
- ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్ రంగాల కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు
- సింగపూర్ పర్యటనలో 3వ రోజు పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు
- డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు ఏపీ అనుకూలమని సీఎం సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలకు స్పష్టం
- ఏపీలో పెట్టుబడి అవకాశాలపై జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, సింగపూర్‌కు చెందిన పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు

అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడం వల్ల సింగపూర్ కన్సార్టియం అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని తెలిపారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు విల్మర్ టెక్నాలజీ సానుకూలంగా స్పందించింది. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు ఏపీ అనుకూలమని సీఎం సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు.సింగపూర్ సిద్ధంగా ఉంది: సీఎం చంద్రబాబు 3వ రోజు సింగపూర్ పర్యటనలో ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వ విధానాలను తప్పుపడుతూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉండేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంక ఏపీలో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని వెల్లడించారు. భారత్?లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఎదురు - మిగతా 2 లో

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ సమీక్ష

- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు
- ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు
- తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం
- ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు
- గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు



గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న - మిగతా 2 లో

## శ్రీశైలం, నాగార్జునసాగర్ గేట్లు ఎత్తివేత

మరింత పెరిగిన వరద ప్రవాహం

శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు

శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులు

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరగటంతో 7 గేట్ల ద్వారా నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల

7 స్పిల్ వే గేట్ల ద్వారా 1.80 లక్షల క్యూసెక్కులు విడుదల

భారీ వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారడంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల



2 లో

# సంపాదకీయం

## మార్పులేని మణిపూర్



ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతిపాలనను మరో ఆర్నెల్లు పొడిగించాలని కేంద్రం నిర్ణయించుకుంది. రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడ్డాయన్న కేంద్రం వాదన సరైనదే అయినప్పుడు ఈ కొనసాగింపు అవసరం నిజానికి ఉండకూడదు. పగ్గాలు మరో ఆర్నెల్లు కేంద్రం చేతిలోనే ఉండాలని అనుకుంటున్నారంటే, రాష్ట్రం ఇంకా గాడినపడలేదని ఒప్పుకున్నట్టే. తమకు ఎంతో ప్రీతిపాత్రుడైన బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికంటే మణిపూర్ తొలి ఆర్నెల్ల రాష్ట్రపతి పాలనలో మెరుగుపడిందనీ, మరికొంతకాలం ఇలాగే తమచేతుల్లోనే కొనసాగితే పూర్తిగా బాగుపడిపోతుందని కేంద్రం తాను నమ్ముతూ, మననూ నమ్మమంటున్నదేమో!వచ్చే ఏడాది ఫిబ్రవరి 13వరకూ వర్తించబోయే ఈ కొనసాగింపుతో మణిపూర్ ఏడాది రాష్ట్రపతిపాలన పూర్తిచేసుకుంటుంది. రెండేళ్లపాటు మతాల మధ్య చిచ్చురాజేసి, రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చేసిన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 13న రాజీనామా చేయడంతోనే రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చింది. ప్రభుత్వ వ్యవస్థలన్నీ కుప్పకూలి, యంత్రాంగం నిర్వీర్యమై, అరాచకం ప్రబలిపోవడంతో ఇక నేరుగా రాష్ట్రాన్ని గుప్పిట్లోకి తీసుకోకతప్పదని కేంద్రం భావించింది. సంక్షోభ నివారణకు ఉద్దేశించిన తాత్కాలిక చర్యగా ప్రజలు రాష్ట్రపతిపాలనను భావిస్తారు కనుక, సాధ్యమైనంత త్వరలో దానిని ఎత్తివేసి ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పే పని మొదలవుతుందని కూడా ఆశిస్తారు. అయితే, మణిపూర్ విషయంలో కేంద్రం నిర్ణయం ఇందుకు విరుద్ధంగా ఉన్నందున, రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రతిష్ఠించి, సమాజాన్ని సాధారణస్థితికి తెచ్చే కృషిలో ప్రభుత్వ ప్రయత్నాలు పరిపూర్ణంగా ఫలించలేదని అనుకోవాలి.బీరేన్‌సింగ్ దిగినవెంటనే రాష్ట్రంలో పరిస్థితులు మారిపోతాయన్న భ్రమలు ఎవరికీ లేవు. ఆఖరునిముషం వరకూ ఆయన ముఖ్యమంత్రిగా కాక, ఒక మీతీ నాయకుడిలాగానే వ్యవహరించడంతో, రాష్ట్రం మతవిద్వేషాలతో భగ్గుమన్నది, మీతీలకూ కుకీ%–%జో తెగలకు మధ్య అవిశ్వాసం పతాకస్థాయికి చేరింది. పోలీసు బలగాలను మీతీ మిలిటెంట్ గ్రూపుల జోలికి పోకుండా నిరోధించారాయన. 'వాళ్ళను ఆయుధాలు దోచుకోనివ్వండి' అంటూ మీతీలపక్షాన ఆయన చేసిన వ్యాఖ్యలు ఆడియోటేపుల రూపంలో లీకై, వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ పోయి, ఆ గొంతు బీరేన్‌దేనని నిర్ధారణ జరిగి, తనతోపాటు బీజేపీ పెద్దలు పరువుకూడా తీశారు. బీరేన్‌ను తప్పిస్తే తప్ప, హింసకు అడ్డుకట్టపడదని, పరిస్థితులు మారవని మీతీయేతర జాతులూ తెగలూ 2023 నుంచీ మొత్తుకుంటూనే ఉన్నాయి. అయినా, ఢిల్లీ పెద్దలు దిగిరాలేదు. రెండేళ్ళపాటు ఆయన చిత్తం వచ్చినట్టు వ్యవహరించాడు. ఎప్పుడైతే బీరేన్‌కు వ్యతిరేకంగా పార్టీలోనే నిప్పురాజుకొని, స్పీకర్ కేంద్రంగా తిరుగుబాటు రాజకీయం సాగి, కాంగ్రెస్ ఎత్తులతో బీజేపీప్రభుత్వం కూలిపోవడం ఖాయమని తేలిపోయిందో, కేంద్రం ఆయనను నిర్దాక్షిణ్యంగా వదిలించుకుంది. అవిశ్వాసతీర్మానానికి తావులేకుండా ఢిల్లీపెద్దలు రాష్ట్రపతిపాలన విధించి, రాష్ట్రం చేజారిపోకుండా జాగ్రత్తపడ్డారు. బీరేన్ నిష్క్రమణ తరువాత, హింస క్రమంగా నియంత్రణలోకి వచ్చింది, ఆయుధాల స్వాధీనం కూడా జోరందుకుంది. ఇటీవల మీతీ రాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' నాయకుడు కనాన్ సింగ్‌ను సైతం సీబీఐ అరెస్టుచేసింది. అప్పుడు కాస్తంత హింస రేగినా, గతంతో పోల్చితే మీతీల జోరుతగ్గి, కుకీ%–%జో తెగల విశ్వాసం పెరిగింది.సాధ్యమైనంత త్వరలో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందని, అందుకు కేంద్రహోంమంత్రి సానుకూలంగా ఉన్నారని బీరేన్‌సింగ్ ఈ మధ్య తరచుగా తెరమీద కనిపిస్తూ హామీలు ఇస్తున్నారు. తొలి ఆర్నెల్ల రాష్ట్రపతిపాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడినప్పటికీ, బీరేన్ కారణంగా నిలువునా చీలిన సమాజాన్ని దగ్గరచేసే ప్రయత్నాలు జరగలేదు. పౌరసమాజ భాగస్వామ్యంతో పాటు, రాష్ట్రంలో రాజకీయవాతావరణం నెలకొన్నపక్షంలో ఆ అగాధాన్ని పూడ్చడానికి వీలుపడుతుంది. సాధ్యమైనంత వేగంగా రాష్ట్రపతిపాలనకు స్వస్తిచెప్పి, అన్ని జాతులు, తెగల సముచిత ప్రాతినిధ్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినపక్షంలో మణిపూర్‌లో మార్పు చూడగలం.

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ సమీక్ష

సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి.ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## మున్సిపల్ శాఖపై సీఎం సమీక్ష

కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు.విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు."నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి.మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.." అని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం రేవంత్ సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

మొదటిపేజీ తరువాయి –
చూస్తున్నాయన్నారు.పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు తెలిపారు. 2014–2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేసి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు గుర్తు చేశారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని వెల్లడించారు. సీఎం చంద్రబాబుతో సమావేశం తర్వాత పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు ధన్యవాదాలు: వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు రాష్ట్ర ప్రజల తరఫున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్?తో జరిపిన చర్చలు బాటలు వేశాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని సీఎం అన్నారు.ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటు: రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మోహన్ కంకణవల్లిని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి.రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం: ఎస్ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు సీఎం వివరించారు. ఎంఆర్‌వో విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామని చెప్పారు.వివిధ సంస్థలతో వరుస సమావేశాలు: రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు విల్మర్ టెక్నాలజీ సానుకూలంగా స్పందిదింది. నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం వరుస సమావేశాలు నిర్వహించారు. కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో జరిగిన భేటీలో అమరావతి నగర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

# మాది భారత్ అని పీవోకేలోని ప్రజలు చెప్పే రోజు తప్పక వస్తుంది

మొదటిపేజీ తరువాయి – సిందూర్‌ను మళ్లీ ప్రారంభించేందుకు వెనుకాడమని తేల్చిచెప్పారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని చెప్పారు. రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చను ప్రారంభించిన రక్షణమంత్రి దేశ భద్రత విషయంలో విపక్షాలు కూడా బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు.దేశ భద్రత విషయంలో మన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని విపక్షాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. 1962, 71 యుద్ధాల్లో విపక్షంలో ఉన్నప్పుడు తాము నిర్మాణాత్మక పాత్ర పోషించామని చెప్పారు. సైన్యానికి జరిగిన ఆస్తినష్టంపై తాము ఆనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదని గుర్తుచేశారు. తమది కూడా భారత్ అని పీవోకేలోని ప్రజలు పలికే రోజు తప్పక వస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.భారత్ వద్ద ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి ఎయిర్‌క్రాఫ్టులున్నాయి. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 2014 కంటే 35 రెట్లు పెరిగాయి. 2014లో రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు రూ.686 కోట్లుగా ఉండగా 2024 నాటికి రూ.24 వేల కోట్లకు పైగా రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు. వంద దేశాలకు పైగా రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు జరుగుతున్నాయి. 2029 నాటికి రూ.50 వేల కోట్ల రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు లక్ష్యం. రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 10 అగ్ర దేశాల సరసన నిలిచాం. భారత్ ఆత్మనిర్భర్ లక్ష్యం సాధిస్తుందని పూర్తి నమ్మకం ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు మద్దతిచ్చే దేశాలకు సందేశం ఇచ్చాం. పాక్ సైనికులు యుద్ధ మైదానంలో భారత్‌పై గెలవలేరు"మే 10న భారత వాయుసేన పాకిస్థాన్‌కు చెందిన పలు వాయు స్థావరాలపై దాడులు చేసింది. దీంతో పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చింది. దాడులను ఆపాలని పాక్? డీజీఎంవో ఛానల్ ద్వారా వేడుకుంది. దాయాది దేశం విజ్ఞప్తి చేయడంతోనే దాడులను ఆపి ఆపరేషన్ సిందూర్‌ను తాత్కాలికంగా నిలిపివేశాం" అని రాజ్‌నాథ్ అన్నారు.ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదానికి సంబంధించి పలు కీలక విషయాలు గురించి రాజ్?నాథ్? ప్రస్తావించారు. ఉగ్రవాదం పూర్తిగా అంతం కావాలని భారత్? కోరుకుంటోందన్నారు. 'మీరు ఉగ్రవాదాన్ని నిర్మూలించలేకపోతే, భారత్? సాయం చేస్తుంది. మేం అందుకు సిద్ధంగా ఉన్నాం' అని పాక్?కు సలహా ఇచ్చారు. సరిహద్దుకు ఆవతలి వైపు పోరాడగల సత్తా భారతసైనికులకు ఉందని ఆపరేషన్? సిందూర్?తో నిరూపించామని ఆయన అన్నారు.పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు తీవ్రవాదులను భారత దళాలు అంతమొందిచాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన భారత దళాలను అభినందించారు. పహల్గాంలో ఉగ్రదాడిపై మోదీ గట్టి సందేశం ఇచ్చారని గుర్తుచేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్? ఎక్కడికైనా వెళుతుందని స్పష్టమైన సందేశం ఇవ్వడమే భారత్? ప్రతిస్పందన, ఆపరేషన్ సిందూర్? లక్ష్యం అని ఆయన నొక్కి చెప్పారు.

# కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులుంటే పహల్గాంలో ఉగ్రదాడి ఎలా జరిగింది?

మొదటిపేజీ తరువాయి –
ఎవరైనా రాజీనామా చేశారా? మణిపూర్‌లో అల్లర్లకు బాధ్యత ఎవరు తీసుకుంటారు? ఆపరేషన్ సిందూర్‌కు మేమంతా ముక్తకంఠంతో మద్దతిచ్చాం. మన సైనికులు ఎంతో ధైర్యసాహసాలతో పోరాడారు. సైనిక బలగాల పోరాటాన్ని మీరు రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారు. పాకిస్థాన్ ఫోన్ చేసి కాళ్లబేరానికి వచ్చిందని అమిత్ షా అన్నారు. మనదేశంలోకి వచ్చి దాడులు చేసిన వారిని ఎందుకు క్షమించాలి?" అని ప్రియాంక ప్రశ్నించారు. "కశ్మీర్‌లో పరిస్థితులు చాలా మారిపోయాయని కేంద్రం చెబుతోంది. కశ్మీర్‌లో శాంతిభద్రతలు నెలకొన్నాయని మోదీ పలుసార్లు చెప్పారు. కశ్మీర్ వెళ్లండి అక్కడ భూమి కొనండి అంటూ మోదీ అంటున్నారు. పహల్గాంలో వివరాలు అడిగి మరీ పర్యాట కులను కాల్చి చంపారు. వాతావరణాన్ని ఆస్వాదించేందుకు పర్యాటకులు అంత దూరం వెళ్లారు.

భార్య చూస్తుండగానే శుభం అనే వ్యక్తిని కాల్చి చంపారు. పహల్గాంలో పర్యాటకుల వద్ద భద్రతాసిబ్బంది ఎందుకు లేరు? పర్వతాలు, అడవుల ద్వారా వెళ్లాల్సిన చోట భద్రతా సిబ్బంది ఎందుకు లేరు? పర్యాటకులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా? పహల్గాం దాడికి రెండువారాల ముందు హోంమంత్రి అక్కడికి వెళ్లి సమీక్ష చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్ షా చెప్పారు."విజయాలే కాకుండా అపజయాలను కూడా ఒప్పుకోవాలని, ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం నిజాలు కూడా చెప్పాలని ప్రియాంక గాంధీ సూచించారు. "ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైనికాధిపతి అమెరికా అధ్యక్షుడిని కలిశారు. ట్రంప్‌ను పాక్ సైనికాధిపతి కలిసి నప్పుడు మనదేశ దౌత్యనీతి ఏమైంది? మీరు ప్రచారంపైనే దృష్టి పెట్టారు దేశ ప్రజల భద్రతపై కాదు." అని ప్రియాంక తెలిపారు.

# శ్రీశైలం, నాగార్జునసాగర్ గేట్లు ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి – శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరగటంతో 7 గేట్ల ద్వారా నీటిని నాగార్జున సాగర్?కు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంలో 2,39,601 క్యూసెక్కులు చేరుతోంది. 7 స్పిల్ వే గేట్ల ద్వారా 1.80 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.78 టీఎంసీలుగా కొనసాగుతోంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తున్నారు. విద్యుదుత్పత్తి చేసి 65,958 క్యూసెక్కులను సాగర్‌కు విడుదల జరుగుతోంది. నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల: ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారడంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగార్జునసాగర్ 26 గేట్లు 5 అడుగులు ఎత్తి 2.04 లక్షలు క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. సాగర్ కుడి, ఎడమ కాలువలు, పవర్ హౌస్‌కు నీటి విడుదల చేశారు. తుంగభద్రకు వరద: కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. దీంతో 23 గేట్లు ఎత్తివేశారు.తుంగభద్రలో 1,27,810 క్యూసెక్కులు చేరుతుండగా, 1,24,485 క్యూసెక్కులు నదికి విడుదల చేస్తున్నారు.తుంగభద్ర పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105 టీఎంసీలు కాగా గేట్ల సమస్య కారణంగా ఈ ఏడాది 80 టీఎంసీలే నిల్వ చేస్తున్నారు. జలాశయం నీటి నిల్వ 75.25 టీఎంసీలుగా కొనసాగుతోంది. తుంగభద్ర నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్

మొదటిపేజీ తరువాయి – దిగువకు విడుదల చేశారు. మొత్తం 26 గేట్లను 5 మీటర్ల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. స్పిల్ వే గేట్లు ద్వారా 2,04,048 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నాయి. ప్రస్తుతం సాగర్? ఇన్? ఫ్లో 2,55,811 క్యూసెక్కులు కాగా, ఔట్? ఫ్లో 2,47,213 క్యూసెక్కులు.జులైలోనే నీటిమట్టం పెరగడంతో : ఎగువన భారీ వర్షాలతో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు వరద తాకిడి పెరిగింది. జూరాల, శ్రీశైలం ఇప్పటికే నిండగా వస్తున్న ఇన్‌ఫ్లోను క్రస్ట్‌గేట్ల ద్వారా కిందకు వదిలారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జున సాగర్‌కు చేరుకుంటోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.60 అడుగులకు చేరుకుంది. పూర్తి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.86 టీఎంసీల నీరు జలాశయంలో ఉంది. గతానికి భిన్నంగా జులై నెలలోనే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. 18 ఏళ్ల తర్వాత తొలిసారి చాలా ముందుగానే నిండింది. సాధారణంగా ఏటా ఆగస్టులో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. ఈసారి మహారాష్ట్ర, కర్ణాటక సహా రాష్ట్రంలోనూ భారీ వర్షాలతో జులైలోనే గేట్లు తెరుచుకున్నాయి.

**18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్? - 14 గేట్లు ఎత్తి నీరు విడుదల**

ఇవాల ఉదయం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముందుగా 6 గేట్లు, తరువాత 14 గేట్లు అధికారులు తెరిచారు. మధ్యాహ్ననికి తరువాత 20 గేట్లను తెరిచారు. ఆ తరువాత మరో 6 గేట్లను తెరిచారు. మొత్తంగా 26 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు.చాలా సంతోషంగా ఉంది : నాగార్జున సాగర్? క్రస్ట్? గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అనంతరం మంత్రి ఉత్తమ్? కుమార్? మీడియాతో మాట్లాడారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు నెహ్రూ పునాది వేస్తే ఇందిరాగాంధీ పూర్తి చేశారని తెలిపారు. 26లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే గొప్ప ప్రాజెక్టు ఇదని కొనియాడారు. సాగర్? కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని లక్షల ఎకరాలకు నీరందుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం వరి పండించడంలో రికార్డు స్థాయిలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా నీరు ప్రవహిస్తోంది. ఐదు గేట్లను పది అడుగుల మేర ఎత్తి స్పిల్‌వే ద్వారా లక్ష క్యూసెక్కులకుపైగా కిందకు వదులుతున్నారు. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883 అడుగులకు చేరింది. నీటినిల్వ 204 టీఎంసీలుగా ఉంది. రాష్ట్ర మంత్రులు పర్యటన దృష్ట్యా నల్గొండ జిల్లా యంత్రాంగం నాగార్జునసాగర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

మొదటిపేజీ తరువాయి – చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని భట్టి చెప్పారు. అంతేగానీ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రాష్ట్ర ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సీఎం చెప్పారని గుర్తు చేశారు. దానిని బీఆర్ఎస్, బీజేపీ నేతలు సిలువలు పలువులు చేసి మాట్లాడుతున్నారన్నారు. రూ. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేదన్నారు. ఎన్ని అప్పులున్నా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని భట్టి అన్నారు. ఈ ప్రభుత్వం దొరల కోసమో, పాలకుల కోసమో పనిచేసే ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యరంగానికి రూ.5950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో 11482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 90లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చిన వైద్యం అందించామన్నారు. గత ప్రభుత్వం గాలికొదిలేసిన వైద్య రంగాన్ని గాడిలో పెడుతున్నామని భట్టి అన్నారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులను తమ ప్రభుత్వం క్లియర్ చేస్తోందన్నారు.రాష్ట్రంలో రైతాంగానికి అండగా నిలిచి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు.పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వారు ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీని పట్టించుకోలేదన్నారు. కానీ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువురిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నదని చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 51 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసాం దేశ చరిత్రలోనే రూ. 200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ పాఠ శాలను నిర్మించుకుంటున్నమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహా రాజ్,రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# మా వ్యూహాలు మాకు ఉన్నాయని కాంగ్రెస్ చెప్పింది



మొదటిపేజీ తరువాయి – కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎలా అమలు చేస్తారని అప్పుడే తాము ప్రశ్నిస్తే, తమ వ్యూహాలు తమకు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు బదులిచ్చారని బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు రిజర్వేషన్ల అంశాన్ని బీజేపీ, బీఆర్ఎస్ మీదకు నెడుతున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్పొరేషన్ పదవుల విషయంలో బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరఫున రాష్ట్రపతిని కలిసి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరుతామని తెలిపారు. అధికార యంత్రాంగంలోనూ కీలకమైన స్థానాలను ఒక అగ్రవర్ణం వారికే ఇచ్చారని ఆరోపించారు. కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు సగం పదవులు కేటాయించాలని ఆయన అన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి మంగళ వారం పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభిందనీయం అని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని హనుమాన్ స్వామి కృప కటాక్షాలతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేష్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, అయిత సత్యనారాయణ, కైలాస ప్రశాంత్,మహేందర్, కాపర్తి సంతోష్,కాశీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా నాగపంచమి వేడుకలు



**భైంసా:జూలై 29:తెలంగాణ సేన న్యూస్ :** పవిత్రమైన శ్రావణమాసంలో వచ్చే నాగపంచమి రోజున భైంసాలోని మాంజిరి గ్రామం వద్దగల నాగదేవతకు భక్తులు వేలమంది వచ్చి దర్శించుకుని తమ కోరికలను నెరవేర్చుకోవడానికి నాగదేవతకు పూజలు చేయడం జరుగుతుంది ఎన్నో సంవత్సరాలు నుండి అక్కడ వెలిసిన నాగదేవత విగ్రహానికి భైంసా మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు దర్శించుకుంటారు భక్తుల కొంగు బంగారం చేసే తల్లిగా ఇక్కడ వెలిసిన దేవతగా చెప్పుకుంటారు.

## మానవతావాది గడ్డం సుభాష్



**ముధోల్:29జూలై(తెలంగాణ సేన న్యూస్) :** ఆపద లో ఉన్న ప్రతి ఒక్కరికి నేను ఉన్నానంటూ సుభాష్ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ ఆకాష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సుభాష్ తన సొంత వాహనం లో సమయానికి భైంసా ఆసుపత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందజేసి పలువురి చేత మన్ననలు పొందుతున్నారన్నారు. గర్భిణి స్త్రీలకు, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న సేవలు గురించి అవగాహన కల్పిస్తు న్నాడు. సోమవారం సుభాష్ తన సోదరుని భార్యకు పురిటి నొప్పులు రావడంతో సమాజ సేవగానే భావించి ప్రభుత్వ ఆ స్పత్రికి తీసుకెళ్లి డెలివరీ చే యించి ఆదర్శంగా నిలిచారు. అనంతరం డాక్టర్ ఆకాష్ గర్భిణి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలను అందించా లని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మతీన్, హెడ్ నర్సు విజయ లక్ష్మీ తో పాటు ఆస్పత్రి సిబ్బంది తదితరులున్నారు.

## నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఉచిత డయాబెటిక్ పరీక్షల శిబిరం

### 80 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు.. ఉచిత డయాబెటిక్ పరీక్షలు

### 15 మంది ఆపరేషన్ల కోసం గుర్తింపు




**నకిరేకల్, తెలంగాణ సేన:** నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నోముల గ్రామంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం. డయాబెటిక్ శిబిరం నిర్వహించారు శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ కుంచం. సోమయ్య ప్రారంభించారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నవ్య క్లబ్ అధ్యక్షులు రేపా ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి డాక్టర్ ఆర్ వీరబ్రహ్మం కార్యదర్శి సూర్యచంద్రరావు కోశాధికారి అండెం వెంకన్న డిసి మెంబెర్స్ ఎర్ర శంభు లింగారెడ్డి ఎన్ రామ్మోహన్రావు దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు ఎల్లపు రెడ్డి యాదగిరిరెడ్డి మాజీ అధ్యక్షులు బానాల రామ్ రెడ్డి క%శీ%దాల నారాయణరెడ్డి గుండ్లపల్లి నారాయణ ఉపాధ్యక్షుడు వరకాంతం నారాయణరెడ్డి మునిందర్ రావు మండల బి ఆర్ఎస్ ఉపాధ్యక్షులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు . శిబిరంలో సూర్యాపేట కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ స్వాతి క్యాంపు ఇన్చార్జి వీరేంద్ర చారి ఆధ్వర్యంలో 80 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.. 80 మందికి డయాబెటిక్ బిపి పరీక్షలు చేశారు కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి అందులో 15 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు సూర్యాపేట కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## ముధోల్ లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు...



**ముధోల్, జులై 29(తెలంగాణ సేన న్యూస్ ):** మండలకేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామ సమీపంలో గల పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కళ్ళను పాలతో కడిగి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగుల పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్థానిక పురాతన ఆలయమైన శ్రీ జటశంకర ఆలయం, శ్రీ పశు పతినాథ్ శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు.

## గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్




**ముధోల్:29జూలై (తెలంగాణసేన న్యూస్.) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, క ళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసి లో ఖాళీగా ఉన్న 39 సీట్ల భర్తీ కి ఈనెల 31వ తేదీ న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వ హించినట్లు క ళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్. న ర్సింహారెడ్డి మం గళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన 2024-25 సంవత్సరం లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కౌన్సిలింగ్ కు అ ర్హులన్నారు. విద్యార్థులు ఒరిజి నల్ సర్టిఫికెట్స్ తో పాటు కుల, ఆదాయ,రెసిడెన్సి ధ్రువీకరణ పత్రాలను రెండు జతలు తీసు కొని రావాలన్నా రు. 31వ తేదీ న ఉదయం 9 గంటలకు కౌన్సె లింగ్ కు హా జరు కావాలన్నా రు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీ లన అనంతరం కుల,పదో తర గతి ఉత్తీర్ణత శాతాన్ని బట్టి కౌ న్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. కౌన్సెలింగ్ కు ఎంపికైన విద్యా ర్థులు ఒరిజినల్ పత్రాలను స మర్పించి కళాశాలలో ప్రవేశం పొందాలన్నారు.

## గొర్రెల మందపై కుక్కల దాడి ఏడు గొర్రెలు మృతి

### బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన పల్లె బీరయ్య గొర్రెల మందపై కుక్కల దాడిలో 7 గొర్రెలు మృతి చెందాయి రైతు ను ఆదుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయం తెలుసుకున్న వెంటనే రైతు బీరయ్యకు స్పందించి వెంటనే 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈ సందర్భంగా ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బీరయ్య వెంకటయ్య లక్ష్మీనారాయణ గౌడ్ రాజు మల్లయ్య భూపాలు విజయ్ మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు

## తండ్రి కి తలకొరివి పెట్టిన కూతురు



**కొత్తగూడ తెలంగాణ సేన. :** మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో తండ్రి కి తలకొరివి పెట్టిన కూతురు మండల కేంద్రంలో వజ్జ సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కూతురు నాగమణి తండ్రి కి తలకొరివి పెట్టింది. నాగమణి అత్తగారు కొత్తగూడ మండలం కొత్తపల్లి భర్త సిద్ధబోయిన నర్సయ్య

## సీఆర్టి ఉపాధ్యాయుని కుటుంబాన్ని ఆదుకోవాలి

### .గిరిజన సంఘం జిల్లా నాయకులు నరేందర్ రాథోడ్



**ముధోల్: జూలై29(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ ఆశ్రమ పాఠశాలలో సి ఆర్టి వ్యాయామ ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహిస్తున్న ఆ డే నరేష్ ఆకస్మికంగా రోడ్డు ప్ర మాదంలో మృతి చెందడంతో కుటుంబాన్ని ఆదుకోవాలని గి రిజన సంఘం జిల్లా నాయకు లు రాథోడ్ నరేందర్ కోరారు. ఆడే నరేష్ ముధోల్ ఆశ్రమం పాఠశాలకు బయోమెట్రిక్ హా జరు కోసం త్వరగా చేరేందుకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిం చి ప్రాణాలు కోల్పోయారని ఆ వేదన వ్యక్తం చేశారు.నిరు పేద కుటుంబానికి చెందిన సిఆర్టికు ప్రభుత్వం అన్ని విధాల ఆదు కోవాలని కోరారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చి సిఆర్టి గా పనిచేస్తూ తన కొడుకును సమాజానికి వైద్య సేవలు అం దించేందుకు డాక్టర్ చదువులు చదివిస్తున్నారని పేర్కొన్నారు. అయితే సిఆర్టి అకాల మరణం తో కుటుంబం ఆర్థికంగా చితికి పోయి పిల్లల చదువులు సైతం మధ్యలోనే ఆగిపోయే అవకా శం ఉందని తెలిపారు. మృతు ని కుటుంబంలోని ఒకరికి ప్రభు త్వ ఉద్యోగం ఇవ్వాలని అదేవి ధంగా మెడిసిన్ చదువుతున్న కుమారుడికి ఆర్థిక భరోసా క ల్పించాలని అన్నారు. ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న సిఆర్టిల కు ప్రభుత్వం ఉద్యోగుల హో దా ఇవ్వాలని, కుటుంబ భద్ర తా పథకాలు అమలు చేయాల ని పేర్కొన్నారు. ప్రభుత్వం, వి ద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి మృతుని కుటుం బానికి అన్ని విధాల అండగా ఉండాలని కోరారు.

## కాచారంలో నాగుల పంచమి వేడుకలు ,లక్ష్మీ నారాయణ కళ్యాణం







**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, సామూహిక కుంకుమ అర్చన, బోనాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ముఖ్యఅతిథులుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా , హైదరాబాద్ ఉప్పల్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నాగులూరి సుజాత అశోక్ దంపతులు పాల్గొన ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జులకంటి అశోక్ గుప్త, యాదాద్రి భువనగిరి జిల్లా ఐ వి ఎఫ్ వాణిజ్య కమిటీ చైర్మన్ బోనగిరి చంద్రశేఖర్ గుప్తా దంపతులు, ఈసీఐఎల్ రేణికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త హైదరాబాదుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వై నరేందర్ రెడ్డి సరిత దంపతులు, కాచారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మరియు తాజా మాజా ఎంపీటీసీలు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పగడాల శ్రీనివాస్ , ఈసీఐఎల్ కు చెందిన వేముల ప్రభాకర్ గౌడ్ - పుష్పలత, ధర్మేంద్ర చారి - స్వప్న దంపతులు, ఉప్పల ప్రవీణ్ కళ్యాణి దంపతులు, దుప్పల దేశిరెడ్డి రజిత దంపతులు , మార్కండేయ కమిటీ సభ్యులు పార్వతీ సోమరాజులు, మరియు రఘునాథ పుర వాస్తవ్యులు బెజ్జాల విశ్వనాథం గుప్తా, చంద్రశేఖర్, నల్గొండ జిల్లా రజక సంఘం నాయకులు రెడ్డిపల్లి సైదులు దంపతులు, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంకి చెందిన ఐవిఎఫ్ నాయకులు లెంకల పల్లి శ్రీనివాస్ ఉప్పగల నరసింహులు , వుప్పగల శ్రీనివాస్ వి హరికృష్ణ , శ్రీ సాయి జూనియర్స్ అధినేతలు విష్ణు , రఘునాథమ్లు , గజ్వేల్ ఆర్యవైశ్య నాయకుడు అయిత సత్యనారాయణ గుప్తా, రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రామగుప్త, సినీ నిర్మాత సామా శ్రీధర్ ప్రశాంతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో రాజకీయాలు తగవు

### యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్



**తెలంగాణ సేన హుజూరాబాద్ ప్రతినిధి జూలై 29 :** హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నిత్యం పత్రికల్లో ప్రసార మధ్యమాల్లో,సోషల్ మీడియా లో కనిపించడం కోసం తనకు నచ్చినట్లు మాట్లాడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిత్యం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడమే టార్గెట్ గా పెట్టుకుని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నోటికి వచ్చినట్లు అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని ఆయన తీరు చూస్తుంటే హుజూరాబాద్ ప్రజలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తి విమర్శించడం తగదని కాంగ్రెస్ కు బిఆర్ఎస్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపించిందని కెసిఆర్ కేటీఆర్ మెప్పుకోసం మరియు ఏదో ఒకటి మాట్లాడి నిత్యం వార్తల్లో ఉండాలని కౌశిక్ రెడ్డి పిచ్చిపిచ్చిగా నోటికి వచ్చినట్టు మాట్లాడు తున్నాడని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కో వాల్సి వస్తుందని హెచ్చరించారు ప్రజలను మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ చేసి చస్తానని గెలిచిన కౌశిక్ రెడ్డి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాల వసతులలో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడమే కాకుండా గత బిఆరెస్ ప్రభుత్వం కంటే అదునాతన సౌకర్యాలు అందిస్తుంటే అది చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నవని ప్రభుత్వం పట్ల లేని పోనీ నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## చిలుకు స్వామికి గౌరవ డాక్టరేట్ పతకం..

### -సామాజిక సేవల్లో విశిష్టంగా నిలిచిన సేవలకు గుర్తింపుగా హెచ్ఎస్యుసి ఇంటర్నేషనల్ నుండి పురస్కారం




**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 29 :** సామాజిక సేవల పట్ల తనదైన దృక్పథంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (ఎస్ సిఆర్ఈ సిసిఎస్), సికింద్రాబాద్ అధ్యక్షుడు చిలుకు స్వామికి గౌరవ డాక్టరేట్ లభించింది. అమెరికాకు చెందిన డిటియు అనుబంధ సంస్థగా ఉన్న హెచ్ఎస్ సి థియాలజికల్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ ఈ గౌరవాన్ని ప్రకటించింది. ఈ మేరకు గోవాలో నిర్వహించిన "డ్రీమ్ అచీవ్మెంట్ 2025" అవార్డు కార్యక్రమంలో రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ గౌరవ పతకాన్ని ప్రొఫెసర్ డా. ఆనంద్, ప్రొఫెసర్ మురళి మోహన్, ప్రొఫెసర్ కిరణ్ కుమార్, ప్రొఫెసర్ పవన్ కుమార్లు సంయుక్తంగా అందజేశారు. చిలుకు స్వామి స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లాలోని శారాజిపేట గ్రామం. చిన్ననాటి నుంచి సేవా దృక్పథంతో పెరిగిన ఆయన, "మిత్ర యువజన సేవా సంఘం" అనే సంస్థ ద్వారా గ్రామీణ అభివృద్ధికి కృషి చేశారు. ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు, శ్రమదానం, రక్తదాన శిబిరాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో సేవలు నిర్వహించారు. ఉస్మాని యా విశ్వవిద్యాలయంలో %వీ.జశీఎ% పూర్తి చేసిన తర్వాత కుటుంబ పరిస్థితుల కారణంగా రైల్వేలో ట్రాక్మెన్ ఉద్యోగాన్ని చేపట్టిన స్వామి, అక్కడే తన క్రమశిక్షణ, సేవా దృక్పథంతో ఆదర్శంగా నిలిచారు. రైల్వే ఉద్యోగిగా తన సహచరుల సంక్షేమం కోసం ఆరోగ్య సదుపాయాలు, విద్యా సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టి హృదయాల్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా చిలుకు స్వామి మాట్లాడుతూ, "ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను కలిపిస్తోంది. ఎక్కడి నుంచి వచ్చానన్నది మర్చిపోకుండా, సామాజిక సేవే నా ధ్యేయంగా కొనసాగుతాను. నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి అంకితం," అని భావోద్వేగంగా తెలిపారు. తన కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, రైల్వే సహచరులపట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్వేత ఐలమ్మకు మహిళ కమిషన్ సభ్యురాలుగా బాధ్యతలు అప్పగించాలి



**తెలంగాణసేన :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా వారిని సమాజంలో అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తుందని గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటం జరిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చాకలి ఐలమ్మ ను కాంగ్రెస్ ప్రభుత్వం అగౌరపరిచిందని విమర్శించారు. గత పది నెలల క్రితం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి కళామందిరం వేదిక సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవిని ఇస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. అయితే పదవిని ప్రకటించి 10 నెలలు గడుస్తున్నప్పటికీ దానికి సంబంధించిన జీవోను ఇవ్వడం విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు సముచితమైన స్థానాన్ని ఇచ్చి సత్కరించుకుంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ' రేవు దాటిన తర్వాత తెప్ప తగిలేసిన ' విధంగా ఉందని మండిపడ్డారు. కాగా రజక జాతి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ఇప్పటివరకు రజకులకు అమలు చేసిన పథకాలు ఏమిటో చెప్పాలని సవాల్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించి రజకుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన వొడితల ప్రణవ్...





### లబ్ధిదారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

### 5 మండలాలు,2పట్టణాల పరిధిల చెక్కుల పంపిణీ.

**తెలంగాణ సేన హుజూరాబాద్ ప్రతినిధి జూలై 29:** పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.నియోజకవర్గపరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు 51,14,000/- విలువ చేసే చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని,చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు.ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.

**ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..:** ప్రజా సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని,ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు,మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,దేవస్థాన చైర్మెన్ లు సీనియర్ నాయకులు,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మహుబుబాబాద్ టౌన్ 24వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదరబోయినా యాకన్న



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 29 :** మహుబుబాబాద్ టౌన్ లో మంగళవారం రోజున స్థానిక 24 వ వార్డులోని యాదవ నగర్ కాలనీలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జీ మాదరబోయినా యాకన్న ఆఫీసర్లు నాగేశ్వరరావు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ సల్వాది దిలీప్ కొత్త మనిత. ఇంద్రారెడ్డి ఆకుల నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదరబోయిన విజయ్ మాదరబోయిన శ్రీశైలం బండారి ప్రదీప్ బెజ్జం ఐలేష్ సాత్విక్ రాయల సాయికుమార్ రాయల వీరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు

### మంజూరు పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భానోత్ దేవేందర్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని వార్త ముస్మి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లు కర్ణగండిలో 15 కుటుంబాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు బానోత్ దేవేందర్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయల మంజూరు పత్రాలను అందజేశారు. గత పది ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలు లేవు కాలయాపన చేసి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల నిరుపేద కుటుంబాలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది ఆనాడైనా ఈనాడైనా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది.. ఎలాంటి పైరవీలు లేకుండా అధికారుల ద్వారా లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు నిరుపేదల కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర నియోజకవర్గ ఎమ్మెల్యే %డ% రాష్ట్ర కేబినెట్ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేకంగా మమ్ముల గుర్తించి మాకు గూడును కల్పించిన " సొంత ఇంటి కల" నెరవేర్చినందుకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మరియు గ్రామ కమిటీ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయంలో మాక్ పార్లమెంటు

### విద్యార్థులే పార్లమెంటు సభ్యులుగా పాత్ర

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను, సోషల్ టీచర్ యాసిన్ ను అభినందించిన ఇంచార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్




**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన న్యూస్ : జూలై 29 :** మహుబుబాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళవారం రోజున కేంద్రీయ, విద్యాలయంలో విద్యార్థులచే మాక్ పార్లమెంటు సభను నిర్వహించారు.విద్యార్థులే,పార్లమెంటు సభ్యులు గా వ్యవహరించి పాలక, ప్రతిపక్షాల పాత్రను పోషించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల విద్యార్థులు సాత్విక, సంజాత, తేజస్, అభినవ్, తౌసిఫ్, రిచిస్, నమన్, జాహ్నవి లు దేశంలోని సమస్యలను లేవనెత్తారు.విద్యా సమస్యలను, స్పోర్ట్స్, వ్యవసాయం, దేశ రక్షణ, ఆరోగ్యం, మహిళా సాధికారత, ఆరోగ్యం,వంటి తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కి తెచ్చారు. తదుపరి,స్పీకర్,వ్యవహరించిన అక్షిత్ పాలక పక్షం వారికి , వారికి సంబంధించిన మంత్రులకు,మాట్లాడవలసిందిగా స్పీకర్ కోరారు. పాలక పక్షం,సభ్యులు,సమర్ధవంతంగా సమాధానం ఇస్తూ...అందరిని ఆశ్చర్యపరిచారు. ప్రధాన మంత్రి గా భవ్యశ్రీ, కేంద్ర ఆర్థిక మంత్రిగా సాత్విక్, మహిళా సాధికారిక మంత్రిగా వర్షిత, వ్యవసాయ శాఖ మంత్రిగా విరించి మౌర్య హెూమ్ మంత్రిగా ప్రణీత, విద్యాశాఖ మంత్రిగా అన్వేష్ పాత్రను పోషించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, చదువుతోపాటు, పలు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. భారత పార్లమెంటు వ్యవస్థను చక్కగా వివరించిన విద్యార్థులను, సోషల్ స్టడీస్ టీచర్ యాసిన్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కీ.శే.ఠాకూర్ బంగారమ్మ గారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన: మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణ 21 డివిజన్ కు చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తి శేషులు ఠాకూర్ బంగారమ్మ ప్రజలందరికీ సుపరిచితులుగా, సౌమ్యురాలిగా ప్రజలందరి మనసుల్లో చిరస్మరణి యురాలుగా నిలిచిపోతుందని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి కొనియాడారు. నేడు కీర్తిశేషులు ఠాగూర్ బంగారమ్మ దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జన సమితి నాయకులు గుంటి రామచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, కొంకేస అరుణ, కొంకిస కిరణ్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పెద్దపెల్లి శ్రీనివాస్, దేశి సాయి పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### మెదడుకు సంబంధించిన సమస్యలువచ్చే ముందు

## శరీరంలో కనిపించే సంకేతాలు..

మెదడుకు సంబంధించిన ఏదైనా సమస్య ప్రారంభమ య్యేటప్పుడు పలు రకాల ముందస్తు హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. అటువంటి వాటిని నిర్లక్ష్యం చేస్తే అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. మెదడుకి సంబంధించిన రుగ్మతల విషయంలో చాలా చిన్న సంకేతాలు కనిపిస్తాయి. వెంటనే వీటిని కొందరు గుర్తించలేరు. కానీ దీని కారణంగా, భవిష్యత్తులో ఇది తీవ్రమైన వ్యాధులుగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి మెదడుకు సంబంధించిన సమస్యలకు సంబంధించి ఎలాంటి సంకేతాలు కనిపిస్తాయనేది ఇప్పుడు తెలుసుకుందాం. చిన్న చిన్న విషయాలను నిరంతరం మర్చిపోవడం, తరచుగా కీలు, మొబైల్ లేదా ఏదైనా ముఖ్యమైన పనిని మర్చిపోవడం సాధారణం కావచ్చు, కానీ ఈ సమస్య మళ్లీ మళ్లీ జరిగితే, అది ఆందోళనకు కారణమవుతుంది. ఇది అల్జీమర్స్ లేదా డిమెన్షియా వంటి వ్యాధుల ప్రారంభ సంకేతం కావచ్చు. ఒక వ్యక్తి ఇటీవలి సంఘటనలను గుర్తుంచుకోలేకపోతే లేదా అదే ప్రశ్నను పదే పదే అడిగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. బ్రెయిన్ ఫాగ్.. అనేది ఒక వ్యక్తి దృష్టి కేంద్రీకరించడం, ఆలోచించడం లేదా నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది పడే పరిస్థితి. ఇది థైరాయిడ్, నిరాశ, నిద్ర లేకపోవడం లేదా పోషకాహార లోపం వల్ల కావచ్చు. మీకు నిరంతరం గుండె బరువెక్కినట్లుగా అనిపించడం, పని చేయాలని అనిపించకపోవడం లేదా ఆలోచించడం, అర్థం చేసుకోవడంలో ఇబ్బంది ఉంటే, ఇది మెదడు సమస్యకు కూడా సంకేతం కావచ్చు. తలనొప్పి ఒక సాధారణ సమస్య, కానీ అది తరచుగా, తీవ్రంగా ఉంటే, అది మైగ్రేన్, మెదడు కణితి లేదా అధిక రక్తపోటుకు సంకేతం కావచ్చు. తలనొప్పితో పాటు వాంతులు, దృష్టి మసకబారడం లేదా మూర్ఛపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరం తల తిరగడం లేదా సమతుల్యత కోల్పోవడం లోపలి చెవి సమస్య, నాడీ సంబంధిత రుగ్మత లేదా స్ట్రోక్‌కు సంకేతం కావచ్చు. ఎటువంటి కారణం లేకుండా తల తిరుగుతున్నట్లు అనిపిస్తే లేదా నడుస్తున్నప్పుడు తడబడుతున్నట్లు అనిపిస్తే, అది మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎమ్.ఎస్) లేదా పార్కిన్సన్స్ వ్యాధి లక్షణం కూడా కావచ్చు ఆకస్మిక అస్పష్టత లేదా దృష్టిలో మార్పు మైగ్రేన్, డయాబెటిస్ లేదా మెదడు కణితితో సంబంధం కలిగి ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఆప్టిక్ నరాల నష్టాన్ని కూడా సూచిస్తుంది. నిరంతరం దృష్టి మసకబారుతుంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మెదడు రుగ్మత లక్షణాలు కొన్నిసార్లు చిన్నవిగా అనిపించవచ్చు, కానీ వాటిని విస్మరించకూడదు.

# సపోటా పండ్లను రోజూ తింటే ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

**డయాబెటిస్ ఉన్నా కూడా..**

సపోటా పండ్లలో విటమిన్లు ఎ, సి, ఇ లతోపాటు పలు రకాల బి విటమిన్లు, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. శరీరానికి పోషణ లభిస్తుంది. సపోటా పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో ఉండేదంతా సహజసిద్ధమైన చక్కెరనే. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 50 నుంచి 60 మధ్యలో ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను ఎలాంటి అభ్యంతరం లేకుండా తినవచ్చు. కానీ మోతాదులో తినాల్సి ఉంటుంది. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరంతోపాటు గ్యాస్, అసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

సపోటా పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ చక్కెరలు నిరంతరాయంగా రిలీజ్ అవుతూనే ఉంటాయి. దీంతో శక్తి లభిస్తూనే ఉంటుంది. ఈ పండ్లను ఉదయం తింటే రోజంతటికీ శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

సపోటా పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లను తింటే శరీరంలో అధికంగా ఉండే సోడియం బయటకు వెళ్లిపోతుంది. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. సపోటా పండ్లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే ఫాస్ఫరస్, ఐరన్ సైతం లభిస్తాయి. ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. సపోటా పండ్లను తింటే దంతాల ఆరోగ్యం మెరుగు పడుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ ఉదయం పరగడుపునే కలబంద రసాన్ని తాగి చూడండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు ఉంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. అలాంటి మొక్కల్లో కలబంద కూడా ఒకటి. కలబంద ఆకుల్లో ఉండే గుజ్జును సౌందర్య సాధన ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. అయితే కలబంద ఆకుల గుజ్జుతో తయారు చేసే కలబంద రసాన్ని మనం తాగవచ్చు. దీన్ని రోజూ ఉదయం తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కలబంద రసాన్ని సేవిస్తే పలు వ్యాధులు నయమవుతాయని అంటున్నారు. ఈ రసంలో అమైలేజ్, లైపేజ్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి కొవ్వులు, పిండి పదార్థాలను జీర్ణం చేయడంలో సహాయం చేస్తాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**అల్సర్లకు ఔషధం..**

కలబందలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ రసాన్ని తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. కలబంద రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక పేగులు, జీర్ణాశయంలో వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ రసాన్ని సేవిస్తుంటే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గుతుంది. అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. కలబంద రసం సహజసిద్ధమైన డిటాక్సిఫైర్ గా పనిచేస్తుంది. ఈ రసాన్ని తాగితే శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. శరీర భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తాన్ని శుద్ధి చేసేందుకు కూడా కలబంద రసం పనిచేస్తుంది.

**రోగ నిరోధక శక్తికి..**

కలబంద రసంలో పాలీ శాకరైడ్స్ ఉంటాయి. ఇవి తెల్ల రక్త కణాలను ఉత్పత్తి చేస్తాయి. దీంతో శరీరం బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కలబంద రసంలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ రసంలో ఉండే జింక్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కలబంద రసం సేవిస్తుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. కలబంద రసం చర్మానికి, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి తేమ లభించేలా చేస్తాయి. దీంతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ రసం మేలు చేస్తుంది. ఈ రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి.

**శిరోజాల ఆరోగ్యానికి..**

కలబంద రసాన్ని తాగుతుంటే శిరోజాలకు బలం చేకూరుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి, దృఢంగా మారుతాయి. ఈ రసం తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ రసాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ రసాన్ని తాగితే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా కలబంద రసం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అయితే దీన్ని 15 నుంచి 20 ఎంఎల్ కన్నా ఎక్కువ మోతాదులో తాగకూడదు. కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ రసాన్ని తాగకపోవడమే మంచిది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులు కూడా ఈ రసాన్ని తాగకూడదు.

# సోంపు గింజల నీళ్లను రోజూ తాగాల్సిందే.. ఎందుకో తెలిస్తే ఇప్పుడే తాగడం ప్రారంభిస్తారు..!



భోజనం చేసిన తరువాత కొందరు సోంపు గింజలను తింటుంటారు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్ కూడా ఏర్పడకుండా అడ్డుకోవచ్చు. అయితే సోంపు గింజలను వాస్తవానికి రోజూ తినవచ్చు. కానీ వీటిని తినడం అంతగా ఇష్టపడకపోతే సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. లేదా రాత్రి పూట సోంపు గింజలను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. సోంపు గింజల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అజీర్తి తగ్గుతుంది.

**బరువు తగ్గేందుకు..**

సోంపు గింజల నీళ్లను సేవించడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అసిడిటీ తగ్గుతుంది. ఐబీఎస్ అనే అనారోగ్య సమస్య ఉన్నవారు ఈ నీళ్లను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. ఈ నీళ్లలో సహజసిద్ధమైన డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే నీటిని బయటకు పంపిస్తాయి. దీంతో బరువు తగ్గవచ్చు. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలు సైతం బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**మూత్రాశయ సమస్యలకు..**

సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల మూత్రం అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా సోడియం తగ్గించబడుతుంది. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. మూత్రాశయ సమస్యలు ఉన్నవారు ఈ నీళ్లను తాగితే మేలు జరుగుతుంది. మూత్రాశయ ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా సాఫీగా జారీ అవుతుంది. సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, క్వర్సెటిన్, విటమిన్ సి ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

**మహిళల సమస్యలకు..**

సోంపు గింజల నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియంను తగ్గించడంతోపాటు రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోంపు గింజల నీళ్లను తాగితే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా జాగ్రత్త పడవచ్చు. హార్మోన్ల సమస్యలు ఉన్నవారు రోజూ సోంపు గింజల నీళ్లను తాగుతుండాలి. ఈ గింజల్లో అధికంగా ఉండే ఫైటో ఈస్ట్రోజెన్స్ హార్మోన్ల అసమతుల్యతలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మహిళలు ఈ నీళ్లను తాగితే హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. దీంతో రుతుక్రమం సరిగ్గా వస్తుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. ఇలా సోంపు గింజల నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# బీసీ బిల్లుపై కాంగ్రెస్ హ్యాండ్సప్

**బీసీ బిల్లుపై కాంగ్రెస్ హ్యాండ్సప్**
**42% కోటా బాధ్యత బీజేపీదే: పొన్నం**
**రిజర్వేషన్లపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ఢిల్లీలో కోటా కోసం హడావుడి చేయాలని నిర్ణయం**
**5,6,7 తేదీల్లో మంత్రులు, ఎంపీలతో ఢిల్లీకి**
**7న జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు పిలుపు**
**ఏకాభిప్రాయంతో ఆమోదించిన మంత్రివర్గం**
**ఎరువుల కొరత, పునాస కరువు కారణాలతో ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత ఉన్నట్టు చర్చ**
**కోటా లేకుండా ఎన్నికలకెళ్తే నష్టమేనని వాదన**



బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. భవిష్యత్తు కార్యాచరణపై ఢిల్లీ మీదనే భారం మోపింది. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించింది.

బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. భవిష్యత్తు కార్యాచరణపై ఢిల్లీ మీదనే భారం మోపింది. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీ వెళ్లి అక్కడే లాబీయింగ్, ధర్నాలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42% రిజర్వేషన్లు, గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాపై చర్చ జరిగింది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు ముగిసిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు తెలిసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఆమోదించి పంపిన రెండు బీసీ బిల్లులు కేంద్రం వద్ద, ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ వద్ద పెడింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రివర్గం చర్చించినట్టు సమాచారం.

**సాధ్యం కాదన్న నిపుణుల కమిటీ**

కులగణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, 50% పరిమితిని తొలగించకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం అసాధ్యమని న్యాయ నిపుణులు సూచించినట్టు సమాచారం. ఇందుకోసం గతంలో సుప్రీంకోర్టులో వీగిపోయిన వివిధ రాష్ట్రాల కేసులను న్యాయ నిపుణులు ప్రస్తావించినట్టు సమాచారం. నిపుణుల సూచనలతో భవిష్యత్ కార్యక్రమంపై మంత్రులు తర్జనభర్జనపడ్డట్టు సమాచారం. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకుంటూ.. మన చేతిలో ఉన్నంతవరకు చేశామని, కేంద్రం అడ్డుకుంటే మనమేం చేస్తామని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీంతో బీసీ రిజర్వేషన్లు అమలు బాధ్యతను బీజేపీ మీదకు నెట్టాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీలో ఆమోదించి పంపిన రెండు బీసీ బిల్లులు కూడా ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, ఎలాగూ బంతి కేంద్రం కోర్టులోనే ఉన్నది కాబట్టి, రిజర్వేషన్ల అమలు బాధ్యతలు కూడా బీజేపీ మీదనే పెట్టాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు తెలిసింది. ప్రజా వ్యతిరేకతను అధిగమించడానికి ఢిల్లీలో రాజకీయ హల్‌చల్ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అందుకోసం ఆగస్టు 5,6,7 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు, ఎంపీలతో కలిసి ఢిల్లీకి వెళ్లాలని మంత్రివర్గం ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నది. ఈ మూడు రోజులు ఢిల్లీలోనే ఉండి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలవడంతోపాటు ఇండియా కూటమి మద్దతు కోరాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**రిజర్వేషన్లు కొలిక్కి వచ్చాకే ఎన్నికలు**

చట్టపరంగా రిజర్వేషన్ల అమలుకు సాధ్యం కానప్పుడు పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి సూచన చేసినట్టు సమాచారం. సీఎం సూచనను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిసింది. బీసీలకు ఇంతకాలం ఆశపెట్టి, తీరా ఎన్నికల వేళ పార్టీపరమైన రిజర్వేషన్లు అంటే బీసీల నుంచి వ్యతిరేక వస్తుందని వారు హెచ్చరించినట్టు సమాచారం. 42% రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసుకుందామని సూచించినట్టు సమాచారం. ఇప్పటికే ఎరువుల కొరత, పునాస కరువు తదితర కారణాలతో రైతులు ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావంతో ఉన్నారని, దీనికితోడు బీసీ రిజర్వేషన్లు లేకుండా మొండిచెయ్యితో వెళ్తే నష్టపోతామని, క్షేత్రస్థాయిలో పరాభవం తప్పదని పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించినట్టు తెలిసింది. మంత్రుల సూచనలతో ఏకీభవించిన సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లు కొలిక్కి వచ్చిన తరువాతే ఎన్నికలకు వెళ్దామని, అప్పటివరకు ఎన్నికలను వాయిదా వేద్దామనే ఏకాభిప్రాయానికి మంత్రివర్గం వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మైక్రోబ్రూవరీల పాలసీలో సవరణలు, నాలుగు ప్రాంతాల్లో గోశాలల నిర్మాణం, గిగ్ వర్కర్ల పాలసీ తదితర అంశాల మీద కూడా క్యాబినెట్ చర్చించినట్టు సమాచారం.

**సీతారామ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 19,325 కోట్లు**


సమీకృత సీతారామ బహుళార్ధక సాధక ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.19,325 కోట్లకు సవరించారు. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.13,057 కోట్లతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018లో ఆమోదం తెలిపింది. తాజాగా ఆ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.19,325 కోట్లకు సవరించింది. సోమవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్-3లోని ప్యాకేజీ-2 పనులను సైతం రూ.526 కోట్ల నుంచి రూ.1,348 కోట్లకు సవరించింది. అదేవిధంగా నాగార్జునసాగర్ ఎడమకాలువ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌పై ముక్తేశ్వరపురం, గనపవరం మేజర్ కెనాల్ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం బుగ్గమందారం గ్రామంలో కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.415 కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సదరమాట్ బరాజ్ అంచనా వ్యయాన్ని రూ.516 కోట్ల నుంచి రూ.676 కోట్లకు సవరించారు. మోడికుంట వాగు ప్రాజెక్టు వ్యయాన్ని రూ.522 కోట్ల నుంచి రూ.714 కోట్లకు సవరిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా ఈ సమావేశానికి మంత్రి శ్రీధర్‌బాబు హాజరు కాలేదు.

**బీసీ మంత్రులను లెక్కచేయని సీపీఆర్వో**

సెక్రటేరియట్ సాక్షిగా సీపీఆర్వో మల్సూర్ బీసీ మంత్రులను అవమానించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రివర్గ సమావేశం సోమవారం రాత్రి 8 గంటలకు ముగిసింది. బీసీ రిజర్వేషన్ల అంశమే ప్రధాన ఎజెండా కాబట్టి, సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించాలని బీసీ మంత్రులకు సూచించారు. దీంతో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండ సురేఖ కలిసి మంత్రి వాకిటి శ్రీహరి చాంబర్‌లో కూర్చున్నారు. మీడియాకు వెల్లడించాల్సిన అంశాలను వీరికి సీపీఆర్వో మల్సూర్ బ్రీఫింగ్ చేయాల్సి ఉన్నది. అయితే, సీపీఆర్వో మాత్రం 'బీసీ మంత్రులే కదా' అని సమావేశం ముగిసిన వెంటనే తన బాధ్యతను వేరొకరికి అప్పగించి వెళ్లిపోయినట్టు బీసీ మంత్రులు గుర్తించారు. ఆయన కోసం దాదాపు 50 నిమిషాలపాటు ఎదురుచూసిన మంత్రులు ఓపిక నశించి మీడియా సమావేశాన్ని రద్దు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం

# కోటాతో ఆటలొద్దు

**సీల మనోభావాలను దెబ్బతీస్తే తీవ్ర పరిణామాలు**
**బీసీలను మోసం చేసేందుకు నాటకాలాడుతున్న కాంగ్రెస్, బీజేపీ**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల**



తెలంగాణలోని బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా బీజేపీ, కాంగ్రెస్ వ్యవహరిస్తే తీవ్ర పరిణమాలు ఉంటాయని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా బీజేపీ, కాంగ్రెస్ వ్యవహరిస్తే తీవ్ర పరిణమాలు ఉంటాయని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్ రేకుర్తిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఒకరేమో 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని, మరొకరేమో ముస్లింలను కలిపినందుకే అడ్డుకుంటున్నామని తెలంగాణలోని బీసీల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో తమిళనాడు సీఎం జయలలిత ఢిల్లీ వెళ్లి రిజర్వేషన్ అంశం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్పించారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీలందరినీ రాజకీయాలకు అతీతంగా ఢిల్లీకి తీసుకెళ్లి తిష్ఠ వేయాలని సూచించారు. దీనికి తామంతా అండగా ఉంటామని చెప్పారు. మొక్కుబడిగా గవర్నర్‌కు పంపిస్తే వచ్చేది కాదని తెలిపారు. బీసీల కోసం పోరాటం చేస్తున్నది బీఆర్‌ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడుసీమాంధ్ర నాయక

ులెవ్వరూ నోరు మెదపలేదని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు, మోదీ తెలంగాణపై విషం చిమ్మే కుట్రలుపన్నుతున్నారని విమ

ర్శించారు. తెలంగాణను ఆంధ్రాలో కలిపేయాలన్న కుట్రలో భాగంగా ఎంపీ సీఎం రమేశ్ వాఖ్యలు చేశారని విమర్శించారు. తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి బీఆర్‌ఎస్ ఉందని, ఏ పార్టీలో విలీనంచేసే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు

# ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకొని తీరుతం

**థనాల్ ఫ్యాక్టరీని అడ్డుకొని తీరుతం**
**ప్రజలకు తెల్వకుండా అనుమతులెట్ల ఇస్తరు?**
**భూములే మాకు బతుకు.. వాటిని ముమ్మాటికీ వదలం**
**ఎన్‌హెచ్చార్సీ ఎదుట పెద్ద ధన్వాడ ఇథనాల్ బాధితులు**
**పూర్తి అనుమతులుంటే తమ పరిధిలోకి రాదన్న కమిషన్**
**వాడివేడిగా బహిరంగ విచారణ నాలుగు వారాలకు వాయిదా**





'భూములతోనే మాకు బతుకు.. పచ్చని మా బతుకుల్లో విషపు కంపెనీలు పెట్టొద్దు.. ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకుంటాం' అంటూ ఎన్‌హెచ్చార్సీ ఎదుట ధన్వాడ గ్రామస్థులు స్పష్టం చేశారు. హైదరాబాద్,'భూములతోనే మాకు బతుకు.. పచ్చని మా బతుకుల్లో విషపు కంపెనీలు పెట్టొద్దు.. ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకుంటాం' అంటూ ఎన్‌హెచ్చార్సీ ఎదుట ధన్వాడ గ్రామస్థులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ వీ రామసుబ్రమణ్యన్ సోమవారం బహిరంగ విచారణ నిర్వహించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ ఆందోళన చేసిన రైతులు, గ్రామస్తులపై పోలీసులు, ప్రైవేట్ గూండాలు జరిపిన దాడిపై విచారణ జరపాలంటూ ప్రముఖ న్యాయవాది ఇమ్మానేని రామారావు జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో 854/36/2/2025 నంబర్‌లో కేసు స్వీకరించి సోమవారం బహిరంగ విచారణకు తీసుకున్నారు. ప్రభుత్వం తరఫున హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా, లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్ సమక్షంలో కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ టీ శ్రీనివాసరావు విచారణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుల నుంచి కమిషన్ సేకరించింది. తమకు తెల్వకుండానే అధికారులు అనుమతులు ఇచ్చారని కమిషన్ ఎదుట బాధితురాలు మరియమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. పెద్ద ధన్వాడ ప్రాంతంలో ప్రమాదకరమైన ఇథనాల్ ఫ్యాక్టరీ పెడుతున్నట్టు సమీప 14గ్రామాల ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, నాలా కన్వర్షన్‌కు రెవెన్యూ డిపార్ట్‌మెంట్, విద్యుత్ కనెక్షన్‌కు టీజీఎస్‌పీడీసీఎల్ వంటి అన్ని వ్యవస్థలు అనుమతులు ఇచ్చినట్టు అధికారులు చెప్పారు. ఆ అనుమతులు ఎలా ఇచ్చారు? ఎవరిని అడిగి ఇచ్చారో తమకు తెలియదని బాధితులు చెప్పారు. ఈ అంశంపై బాధితుల పక్షాన ప్రముఖ శాస్త్రవేత్త బాబురావు మాట్లాడుతూ.. బాధితుల సంతకాలు లేకుండా పర్యావరణ అనుమతులు ఎలా ఇస్తారని అడిగారు. దీనిపై అధికారులను కమిషన్ వివరణ కోరింది. అన్ని రకాల అనుమతులు ఉంటే తామూ ఏం చెయ్యలేమని కమిషన్ తెలిపింది. దీంతో పోలీసులు, ప్రైవేట్ వ్యక్తులు తమపై విచక్షణారహితంగా దాడి చేశారంటూ బాధితులు కమిషన్ దృష్టికి తెచ్చారు. గ్రామస్తుల దాడిలో తమ సిబ్బంది గాయపడ్డారంటూ పోలీసులు తెలిపారు. బాధితులపై ఎలాంటి భౌతికదాడులు జరగలేదని ఎస్పీ తెలిపారు.

**రక్తంతో స్టేషన్‌కు వెళ్లినా కేసు తీసుకోలే..**

న్యాయవాది రామారావు కలుగజేసుకొని బాధితురాలు మరియమ్మను తీవ్రంగా కొట్టారని, గ్రామాల్లో లేనివారి పేర్లను కూడా కేసుల్లో పెట్టారని కమిషన్‌కు చెప్పారు. బౌన్సర్లను పెట్టించి మరీ కొట్టించారని బాధితుడు పవన్‌పాల్ తెలిపారు. బాధితుల పక్షాన కాకుండా కంపెనీ తరఫున పోలీసులు వకాల్తా పుచ్చుకున్నారని పేర్కొన్నారు. 'రక్తంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా, ఫిర్యాదు తీసుకోలేదని కమిషన్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 15 నిమిషాల పాటు విచారణ అనంతరం, కేసును నాలుగు వారాలకు వాయిదా వేశారు.

# ఉరి వేసుకుని దంపతులు ఆత్మహత్య



%ఏపీలోని అనంతపురం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏపీలోని అనంతపురం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో దంపతులు ఆత్మహత్యకుపాల్పడ్డారు. జరిగిన ప్రాథమిక సమాచార వివరాలు.. హొస్పేటకు చెందిన దంపతులు రెహమాన్ (25), హఫ్రీనా(20) నెల రోజుల క్రితం పెయింటింగ్ పనుల కోసం నేమకల్లు వచ్చారు. అయితే సోమవారం ఇంటిలో ఇద్దరు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు

# ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు :



టీటీడీ జేఈవో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్టు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానిక) భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్టు టీటీడజేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 8 న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. ఈ కారణంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్‌సేవలను టీటీడీ రద్దు చేసినట్లు తెలిపారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్‌ఇడీ స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని ఆదేశించారు

# శ్రీశైల మల్లన్న సేవలో జగద్గురు పీఠాధిపతి



శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చిన్న సిద్ధ రామ శివాచార్య మహాస్వామి వారు దర్శించుకున్నారు. సోమవారం ఆలయ రాజ గోపురం వద్దకు చేరుకున్న వారికి ఈవో శ్రీనివాస రావు, అర్చక వేద పండితులు బిల్వ మాలతో స్వాగతం పలికారు. శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చిన్న సిద్ధ రామ శివాచార్య మహాస్వామి వారు దర్శించుకున్నారు. సోమవారం ఆలయ రాజ గోపురం వద్దకు చేరుకున్న వారికి ఈవో శ్రీనివాస రావు, అర్చక వేద పండితులు బిల్వ మాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనాల అనంతరం అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో వేద పండితులచే వేద వేద స్వస్తి పలకగా ఈవో శ్రీనివాసరావు శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాలు శేష వస్త్రాన్ని అందించారు.

**శ్రీశైల మల్లన్న దర్శించుకున్న అనిల్ చంద్ర పునీత**శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ చంద్ర పునీత దర్శించుకున్నారు. సోమవారం ఆలయ రాజ గోపురం వద్దకు చేరుకున్న వారికి ఈవో శ్రీనివాస రావు పూలమాలతో స్వాగతం పలకగా అర్చక వేద పండితులు తిలకధారణ చేశారు. అనంతరం మోహన్ భగవత్ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనాల అనంతరం అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాలు శేష వస్త్రాన్ని అందించారు

# శ్రీశైలంలో నాగుల చవితి పూజలు



శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల క్షేత్రంలో సోమవారం నాగుల చవితిశ్రీశైలం, జూలై 28: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల క్షేత్రంలో సోమవారం నాగుల చవితి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం తెల్లవారుజామునే తలస్నానాలు చేసి చలివిడిముద్ద, నువ్వుల ఉండలు, వత్తిపత్తి వస్త్రమాల యజ్ఞోపవీతం పలు రకాల పూలు పండ్లతో ఆలయ ప్రాంగణంలోని నాగుల కట్టలో కొలువైన జంటనాగుల విగ్రహాలకు పూజలు చేశారు. ఆవుపాలతో అభిషేకాలు చేసి నైవేద్యాలు సమర్పించారు. శ్రావణ మాసంలో వచ్చే నాగుల చవితికి స్వామి వారికి పూజలు చేయడంతో నాగ దోషాలు తొలిగిపోతాయని స్థానాచార్యులు పూర్ణానంద తెలిపారు

# 10 గంటలకు నాగార్జునసాగర్ గేట్లు ఓపెన్.. ఎ



గువ నుంచి వస్తున్న వరదతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండింది. దీంతో జలాశయం గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మంత్రులు మంత్రులు ౦ ఎత్తనున్నారు. నల్లగొండ: ఎగువ నుంచి వస్తున్న వరదతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండింది. దీంతో జలాశయం గేట్లు ఎత్తేందుకు అధికారులు సినిల్వ ఉన్నాయి. ప్రదాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కాగా, జూలై నెలలోనే సాగర్ నిండటం 18 ఏండ్ల తర్వాత ఇదే మొదటిసారి. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద వస్తుండటంతో 5 గేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

బుధవారం 30 - 07 - 2025

# సాహితీ ద్వారాలు తెరిస్తే విశ్వ దర్శనమే..



జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ సి.నారాయణ రెడ్డి స్మృతిలో ఏటా ప్రదానం చేస్తున్న 'విశ్వంభర' జాతీయ సాహిత్య పురస్కారానికి (2025) గాను ప్రముఖ అస్సామీ కవి నీలిం కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 29న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేయనున్నారు. అస్సామీ సాహిత్యంలో ఒక ప్రత్యేక ముద్ర వేసిన కవి నీలిం కుమార్. సాధారణమైన మాటలతో అసాధారణమైన భావాలను అల్లగలిగే సత్తా ఆయనది. అలంకారాలు లేకుండా, లోతైన భావాలను ఆవిష్కరించే ఆయన కవిత్వం ఆసక్తికరమైన ప్రయాణం. విశ్వంభర అవార్డు సందర్భంగా నీలిం కుమార్‌తో వారాల ఆనంద్ ఇంటర్వ్యూ 'నమస్తే తెలంగాణ' పాఠకుల కోసం ప్రత్యేకం అవార్డు అంటే ఏమిటి? అవార్డును ఎట్లా పరిగణిస్తారు? ఇప్పటికే మీరు మీ కవిత్వానికి అనేక అవార్డులు పొందారు కదా. నా దృష్టిలో బహుమతి అంటే నా శ్రమకు గుర్తింపుగా, నా సాహిత్య రచనలకు మద్దతుగా నిలిచే ఒక గుర్తింపు. అయితే బహుమతులు మాత్రమే సాహిత్యకృతులను కొలిచే సాధనాలు కావు, తీర్పు చెప్పే ప్రమాణాలు కాకూడదు. ఒక రచయిత తన కళ పట్ల చూపే నిబద్ధతకు బహుమతులు గుర్తింపుగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాను. అంతేకాదు, రచయితలలో ప్రేరణ నింపుతూ, మరింత విశిష్టమైన రచనలు చేయడానికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

**ఈశాన్య భారత రాష్ట్రాల్లో సాహిత్యం, ముఖ్యంగా కవిత్వ స్థితిగతులు ఎలా ఉన్నాయి?**

ఈశాన్య భారతదేశం వైవిధ్యానికి పెట్టింది పేరు. ఆ ప్రాంతం వైవిధ్యానికి, విభిన్నతకు నిలయంగా ఉంది. అక్కడ ప్రతి రాష్ట్రం తనదైన ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండటం ఆ మొత్తం ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. భిన్నమైన భాషలు, మాండలికాలు, రంగురంగుల దుస్తులు, ఆచారాలు, పండుగల వంటి ప్రతి అంశమూ ఆ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాల నుంచి ఆ ప్రాంతానికి ఉన్న భౌగోళిక దూరం కూడా అక్కడి సాహిత్య స్వరాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది. అక్కడి కవిత్వంలోని విషయాలు, వస్తువులు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రజల పోరాటాలు, విజయాలు, ప్రకృతి సౌందర్యం, ఆచార సంప్రదాయాల సౌరభం ఇవన్నీ అక్కడి కవిత్వానికి ప్రాణం పోస్తాయి. ఈ తరం యువతలో చదువడంపై ఆసక్తి తగ్గిపోతుందన్నది ఇవ్వాల్టి పెద్ద ఫిర్యాదు. వారు ఎక్కువగా దృశ్య మాధ్యమాల వైపు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వం టివి చూసే దిశగా ఆకర్షితులవుతున్నారని అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?నేటితరం చదువడం తగ్గిందని, వారు తమ దృష్టిని దృశ్య వీధులపై వీడియోలు, ముఖ్యంగా వంటివాటిపై మరల్చుకుంటున్నారని చాలామందిలో ఒక పెద్ద హృదయ వేదన ఉన్నది. ఇది పూర్తిగా నిరాధారమనటానికి లేదు. ఆధునిక సాంకేతికత, సామాజిక మాధ్యమాల విప్లవం మన జీవనశైలిని మారుస్తున్న సంగతిని అంగీకరించక తప్పదు. వీడియోలు వేగంగా వినోదాన్ని అందిస్తాయి. వేగం, సరదా, తక్షణ స్పందనలు ఇవన్నీ కొత్త తరం ఆ ప్రపంచంలో మునిగిపోయేలా చేస్తున్నాయి. కానీ, ఇది మొత్తంగా చదువడం నిలిచిపోయిందనే తుది తీర్పునకు రావడం సరైంది కాదు. పఠనపు అలవాట్లు మారుతున్నాయి, అంతే తప్ప అంతగా నశించిపోవడం లేదు. ఇప్పటి తరం చిన్నగా అయినా, నిశితంగా చదువాలని చూస్తున్నది. వారు పెద్ద నవలలు కాకుండా, కవిత్వం, సూక్తులు, బ్లాగులు, సోషల్ మీడియా ఆధారిత వ్యాసాలు చదువటం ఎక్కువగా చేస్తున్నా రు. డిజిటల్ ఫార్మాట్‌లో కూడా మంచి అంశాలు చదివేవారున్నారు. చదువడం ఒక పనిగా కాకుండా, దాన్నొక అన్వేషణగా పరిచయం చేయడం. పుస్తకం పుటల్లో జీవించే లోకాలను చూపించగలిగితే, కొత్త తరానికి చదువడం ఒక ఆటలాంటిదైపోతుంది. అంతేకాక, పుస్తక పఠనాన్ని తో పోటీ చేయించే ప్రయత్నం చేయకుండా, రెండింటినీ సమతుల్యతతో సమన్వయం చేయడం అవసరం.

**కృత్రిమ మేధస్సు పుంజుకుంటున్న ప్రస్తుత తరుణంలో అనువాదం ప్రాముఖ్యం, భవిష్యత్తు ఏమిటి?**

నిజమైన అనువాదానికి మానవ హృదయమే అవసరం. నేను గట్టిగా నమ్మేది ఏమంటే ఏఐ అనువాదం యాంత్రికమైన ప్రక్రియ మాత్రమే. అది పదాలను మార్చగలదు, గణితంగా సరిపోయే వాక్య నిర్మాణాలు ఇవ్వగలదు. కానీ, అది జీవాన్ని, జీవితాన్నివ్వలేదు. సాహిత్యం అనేది గణిత పద్ధతుల్లో కొలవలేని ఒక సజీవ ప్రక్రియ. దానిలో భావాల ప్రవాహం ఉంటుంది, సంస్కృతుల నిగూఢత ఉంటుంది, హృదయాల స్పందన ఉంటుంది. అవి యంత్రానికి చిక్కవు. ఏఐకి పదాల పరస్పర మార్పు సులభమే కానీ, ప్రజల మనసులు పలికే భాష, వారి వేదనల వెనుకనున్న మౌనం, హాస్యపు అంతర్లీన అన్వయం, కవిత్వపు కలల గుణగణాలు ఇవన్నీ మానవ అనుభూతితోనే పుట్టేవి. ఏఐ ఒక సాధనం మాత్రమే, మార్గం కాదు. సాహిత్యానువాదానికి అసలైన మూలం మనసు. భావానికి అర్థం చూపగలిగే కలాన్ని పట్టుకున్న చేతి చలనం.

**సాహిత్య రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువ ప్రతిభావంతుల కోసం మీ సూచనలు ఏమిటి?**

సాహిత్యాన్ని అభ్యసించాలనుకునే యువతకి కలమూ, రచనే కాదు%%% దాని ద్వారా సమాజపు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత కూడా ఉన్నది. రచన అనేది ఒక నిబద్ధత. అది లోతైన అధ్యయనం, సామాజిక సూత్రపాలన, ధైర్యమైన అభిప్రాయాన్ని కోరుతుంది. సాహిత్యంలో ప్రావీణ్యం వహించాలనుకునే వాళ్లు అధ్యయనం, పరిశీలన, అనుభవం ద్వారా పరిణతి పొందాలి. జీవనంలోని అన్ని అంశాల్లోనూ చైతన్యాన్ని కలిగిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకులుగా ఎదగాలి. ఎందుకంటే వారు ఎప్పటికైనా భవిష్యత్తు నిర్ణయాలకు బాధ్యత వహించాల్సిన వారే. దేశ నిర్మాణంలో తమ పాత్రను నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నది.

**కొత్త తరం వ్యక్తిత్వ నిర్మాణంలో సాహిత్య పాత్ర ఏమిటి?**

సాహిత్యం మన ముందు విస్తారమైన ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. అది మనలను సంకుచిత ఆలోచనలు, కట్టుబాట్లు కుళ్లిన అననుకూలమైన మనస్తత్వా ల నుంచి విముక్తం చేస్తుంది. సాహిత్యం భిన్నత్వాల నడుమ వంతెనగా నిలుస్తుంది. అది మనలను సంఘటనల మధ్య ఉన్న గోడలను అధిగమించి, ప్రపంచ పౌరులుగా మలచుకొనే శక్తిని కలిగిస్తుంది. ద్వేషం, సామాజిక విభేదాలు, అసమానత, అసహనం వంటి పరిమిత దృక్పథాల నుంచి బయటపడేందుకు సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. ఇది మనలో అవగాహన పెంపొందించి, భిన్నత్వాన్ని అర్థం చేసుకునే దిశగా నడిపిస్తుంది. మతం, భాష, ప్రాంతం అనే అడ్డంకులను చెరిపేసి మానవత్వాన్ని, విశాలదృష్టిని ఆవిష్కరించే మార్గం సాహిత్యం. సాహిత్యానికి అడ్డుకట్టలుండవు. దాని పయనం విస్తృతమైనది, లోతైనది.

**కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రను మీరెట్లా విశ్లేషిస్తారు?**

కళ, సాహిత్యం, సంస్కృతిని అభివృద్ధి పరచడానికి, పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుంది. ఈ ఆర్థిక మద్దతు సమాజంలో వాటి ప్రాధాన్యాన్ని నిలుపుకొంటూ, వాటి విలువను పెంచే పనిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సహాయంతో కళాకారులు, రచయితలు, సాంస్కృతిక సంస్థలు తమ ప్రతిభను వికసించుకునే అవకాశాన్ని పొందుతారు. కళలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వం సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలు, వైవిధ్యం వంటి మౌలిక విలువలను ప్రోత్సహిస్తుంది. దీని ఫలితంగా మన దేశపు సాంస్కృతిక దృశ్యాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిష్ఠించగలుగుతాం.

**దేశంలోని ఇతర భాషల కవిత్వంతో పోల్చితే అస్సాం కవిత్వం ఎలా ఉంటుంది?**

అస్సామీయ కవిత్వం అక్కడి సాంస్కృతిక ఛాయల ప్రతిఫలనం. వారసత్వం, సంప్రదాయాలు, జీవనశైలిలో ప్రతి పదంలోనూ ప్రతిధ్వనిస్తుంది. అయితే, నా నమ్మకం ఏమంటే మన దేశంలోని ప్రతి భాష, ప్రతి ప్రాంతానికి ఒక్కొక్క ప్రత్యేకమైన ప్రాంతీయత ఉంది. అదే వారి కవిత్వంలో ప్రత్యేకంగా మెరుస్తూ, స్థానికతను ప్రపంచానికి పరిచయం చేస్తుంది. నదులు, ప్రకృతి అందాలు, ధైర్యంగా పోరాడే ప్రజల జీవనగాథలు ఈ కవిత్వాన్ని జీవిత వాస్తవాలకు దగ్గరగా తీసుకువెళ్తాయి. మీ అద్భుతమైన కవితలకు ప్రేరణ ఏమిటి? వాటిలో కొన్ని నేను చదివాను, తెలుగులోకి అనువదించి సాహిత్య పేజీల్లో ప్రచురించాను కూడా జీవితానుభవాలే నా కవిత్వానికి మెరుపు, మూలం. జీవితంలోని విభిన్న అనుభవాలు, విభిన్న మనుషులను కలవడం, అనేక చోట్లను అన్వేషించడం, ప్రేమ, ఒంటరితనం లాంటి భావోద్వేగాల మధ్య ప్రయాణించడం ఇవన్నీ నాకు కవిత్వం పట్ల లోతైన ఆసక్తిని కలిగించాయి. ప్రత్యేకంగా నాకు అస్సామీ భాష అంటే ఎంతో మక్కువ. దానిలోని ప్రత్యేకమైన లయ, ఛందస్సు, సౌందర్యపూరితమైన స్వరాల రూపకల్పన ఇవన్నీ నాకు ప్రేరణనిస్తూ, నా భావాలను కవిత్వంగా మలచుకోవడానికి తోడ్పడుతాయి.

# మీ పిల్లలు మట్టి తింటున్నారా.? శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా.?





పిల్లలు బయట ఆడుకోవడానికి ఇష్టపడతారు. వారి మనస్సులు ఎల్లప్పుడూ రంగులు, అల్లికలతో కూడిన ప్రకృతి ప్రసాదాల పట్ల ఆకర్షితం అవుతున్న. అందుకని, వారి నోటిలో గుప్పెడు మట్టి వేసుకొని తినడం మీరు వినడం, చూడటం సర్వసాధారం. కానీ పిల్లలు అనుకోకుండా బురద తిన్నప్పుడు సరిగ్గా వారి శరీరంలో ఏమి జరుగుతుంది? ఈరోజు మనం ఈ స్టోరీలో పూర్తి వివరంగా తెలుసుకుందామా మరి..

పిల్లలు అనుకోకుండా మట్టిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు నేల రకం, దాని కాలుష్య స్థాయిని బట్టి మారుతూ ఉంటాయి. మట్టి తినడం పిల్లల జీర్ణవ్యవస్థ నాశనం అవుతుంది. పిల్లలు ప్రమాదవశాత్తు మట్టిని తిన్నప్పుడు, మొదటగా వారి శరీరం ఆ పదార్థాన్ని నిర్వహించడానికి ప్రయత్నించవచ్చు. ఫలితంగా, అది కడుపులో స్వల్ప వాంతులు లేదా వికారం వంటి స్వల్ప అవాంతరాలను కలిగిస్తుంది. శరీరంలోకి తీసుకున్న మట్టిని శుభ్రపరిచే ప్రయత్నంలో శరీర రోగనిరోధక వ్యవస్థ వాంతులు లేదా విరేచనాలను రేకెత్తిస్తుంది.

చాలా మంది పిల్లలకు, మట్టిని తిన్న వెంటనే ఎటువంటి తీవ్రమైన సమస్యలు ఉండవు. కానీ బ్యాక్టీరియా, పరాన్నజీవులు లేదా విష పదార్థాలను కూడా జీర్ణం చేసుకునే ప్రమాదం ఉంటుంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. తల్లిదండ్రులు పరిష్కరించని ఏవైనా లక్షణాలను గమనిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కొంత ధూళి లేదా బురదను తీసుకోవడం ఒక పాత్ర పోషించే అవకాశం ఉంది.

మీ పిల్లవాడు బురద తినకుండా చూసుకోండి. ఈ విదేశీ ఏజెంట్లకు పిల్లవాడు సహజంగా గురికావడం వల్ల, అతని రోగనిరోధక శక్తి మంచి ఏజెంట్ల నుండి చెడు ఏజెంట్లను వేరు చేయడం నేర్చుకుంటుంది. ఇది పిల్లల జీవితంలోని తరువాతి దశలో ఏవైనా అలెర్జీ ప్రతిచర్యలు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

పిల్లలు మట్టి తినడం వల్ల తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించే ప్రమాదాలలో ఒకటి. జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కోలి లేదా సాల్మోనెల్లా వంటి వ్యాధికారక సూక్ష్మజీవులను తీసుకోవడం.

వివిధ బ్యాక్టీరియాలతో పాటు, బురదలో ఉండే గియార్డియా అనే పరాన్నజీవి కొన్ని జీర్ణ సమస్యలు, శరీరం నుండి నీటిని కోల్పోవడానికి దారితీస్తుంది. నేలలో పురుగుమందులు, భారీ లోహాలు వంటి రసాయనాలు అలాగే కర్మాగారాల నుండి వచ్చే హానికరమైన పదార్థాలు కూడా ఉండవచ్చు. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది.

నిజానికి, సహజంగా నేలపై పడటం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అయితే,

తల్లిదండ్రులు తమ పిల్లలు తీసుకునే నీటిని పరిమితం చేయడంలో అప్రమత్తంగా ఉండాలి. వారు చాలా కలుషితమైన ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలి. ఎందుకంటే అలాంటి పదార్థాలను ఎక్కువగా లేదా తరచుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన ప్రభావాలు ఉండవచ్చు. మట్టి లేదా ధూళిని ఎక్కువగా తీసుకోవడం ప్రమాదకరం కాబట్టి, మితంగా తినడం మంచిది.

# శివయ్య దర్శనానికి కాశీ వెళ్తున్నారా.? ఇవి చూడాల్సిందే..



వారణాసి.. ఇది భారతదేశ ఆధ్యాత్మిక కేంద్రం. ఏటా చాలామంది మంది భక్తులు ముక్కంటి దర్శనానికి వెళ్తుంటారు. అయితే ఇక్కడ కొన్ని ప్రదేశాలు మాత్రమే సందర్శిస్తారు. కాశీలో అనేక రహస్య దేవాలయాలు ఉన్నాయి. ఇవి చాలామందికి తెలిదు. మరి వారణాసిలో ఉన్న రహస్య ఆలయాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

పిత మహేశ్వర శివలింగం: ఈ ప్రత్యేకమైన ఆలయం షీట్ల వీధిలో 40 అడుగుల భూగర్భంలో ఉంది. ఒక చిన్న ద్వారం ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఇది శక్తివంతమైన శివలింగం అని నమ్ముతారు. భక్తులు ఈ ద్వారం ద్వారా మాత్రమే దీనిని వీక్షించగలరు.

కాశీరాజ్ కాళీ ఆలయం: గొడోలియా చౌక్ సమీపంలో ఉన్న ఈ కాశీరాజ్ కాళీ ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు. కానీ పర్యాటకులు ఇది ఎక్కడ ఉందో తెలియక తరచుగా తప్పిపోతారు. గైడ్ ఎవరైన ఉంటె తీసుకొని వెళ్లడం మంచిది.

**బాబా కీనారామ్ మందిర్:** ప్రశాంతమైన, తక్కువ రద్దీ ఉన్న ఆధ్యాత్మిక అనుభవాన్ని కోరుకునే వారు ఈ ఆలయాన్ని తప్పక సందర్శించాలి. శైవ మతంలోని అఘోరి తీర్థయాత్ర స్థలం. ఇది రవీంద్రపురిలో ఉంది.

చింతామణి మహాదేవ్ మందిర్: కాశీ విశ్వనాథ్ కారిడార్ నిర్మాణ సమయంలో పాత భవనాల శిథిలాల మధ్య కనుగొనబడిన ఆలయం ఇది. ఈ ఆలయానికి శివుని పెద్ద కుమారుడు గణేశుడు పేరు పెట్టారు. అతన్ని చింతామణి అని కూడా పిలుస్తారు.

**కుంభ మహాదేవ్ మందిర్ (సముద్ర మంథన్):** కారిడార్ ప్రాజెక్ట్ సమయంలో వెలికితీసిన మరొక ఆలయం కుంభ మహాదేవ్ మందిర్ ఈ ఆలయం మణికర్ణికా ఘాట్ సమీపంలో ఉంది. ఈ భవనం మొత్తం శిల్పకళాతో ఆకట్టుకుంటుంది. అలంకరణలో కుంభ (కుండ) ఆభరణాలను విపరీతంగా ఉపయోగించినందున దీనికి కుంభ మహాదేవ్ అని పేరు పెట్టారు.

**భారత్ మాతా మందిర్:** ఇది భారతమాతకు అంకితం చేయబడిన అంతగా తెలియని ఆలయం. దేశ చరిత్రపై ఒక ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తుంది. వారణాసిలోని మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం క్యాంపస్‌లో ఉంది. ఈ ఆలయంలో సాంప్రదాయ దేవతల విగ్రహాలకు బదులుగా, పాలరాయితో చెక్కబడిన అఖండ భారత్ భారీ పటం ఉంది. ఈ ఆలయం భారత మాతకు అంకితం చేయబడింది.

# జీరో గ్రావిటీ..!



నా ఆలోచనలన్నీ
ఆమె ఆకర్షణపు రేడియస్ పరిధిలో
కక్ష్యా వేగంతో ఆమె చుట్టూనే
పరిభ్రమిస్తున్నాయి..!
ఎడతెరిపి లేకుండా కురిసిన
ఆమె తొలిచూపుల తారల వర్షం
నన్ను జీరో గ్రావిటీలో ముంచేసింది..!
నా హృదయ పుస్తకంపై
ఆమె ముఖచిత్రపు ఉషోదయం
నాకు కొత్త ఫిజిక్స్‌ను పరిచయం చేసింది..!
నా గుండె దిక్సూచి ఇష్టం వచ్చినట్టు
తన దిశను మారుస్తూనే ఉంటుంది
ఆమె నడకల అలికిడి నాకు
తూర్పు దిక్కు అయింది..!
ఆమె మువ్వల అడుగుల అలజడి
నా తలపుల అక్షర కూర్పు అయ్యింది..!
ఆమె కురుల మేఘాల మధ్య మెరుపు
నా జీవితానికి ప్రేమనే మలుపు అయ్యింది..!
మూడుముళ్ల అయానిక బంధం సాక్షిగా
నా జీవన నదిలో ఆమె కలిసిపోయింది
మా ఇద్దరి ఫ్రీక్వెన్సీ ఒకేలా మారి
ఓ కొత్త అనునాదపు సంగీతాన్ని సృష్టిస్తుంది..!
ప్రతిరోజూ ఓ కొత్త సినిమా
హిట్ పాటలా మారి
న్యూటన్ గమన నియమాల తోడుగా
నవ కవిత్వమై విశ్వ వనంలో వికసిస్తుంది
ఇప్పుడు నా జీవితం
ఏక ధృవ అయస్కాంతం
ఏడు వర్ణాల సమ్మేళనం
రెండు హరివిల్లుల సంగమం

## డ్రై ఫ్రూట్స్‌లో ఇది కలిపి తింటే..
# పోషకాల పవర్ హైస్ మీ ఒంట్లో ఉన్నట్లే..



సాధారణంగా ప్రజలు డ్రై ఫ్రూట్స్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి తినడానికి ఇష్టపడతారు లేదా కొంతమంది అలానే తింటారు. కానీ తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయని మీకు తెలుసా? అవును, తేనె మరియు డ్రై ఫ్రూట్స్ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అందువల్ల, మనం రెండింటినీ కలిపి తిన్నప్పుడు, దాని ప్రయోజనాలు చాలా రెట్లు పెరుగుతాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి డ్రై ఫ్రూట్స్, తేనె ఎల్లప్పుడూ మంచి ఎంపికలు. ఈ రెండూ తమకంటూ ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటాయి. అయితే, ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల లభించే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసా..? పోషకాలు సమృద్ధిగా ఉండే డ్రై ఫ్రూట్స్, వాటికి తేనెలోని ఔషధ గుణాలు తోడై, అద్భుతమైన ఆరోగ్య లాభాలను చేకూరుస్తాయి.

**డ్రై ఫ్రూట్స్, తేనె పోషకాల గని:**

**డ్రై ఫ్రూట్స్ (ఎండు పండ్లు):** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, అంజీర్, ఖర్జూరం, కిస్మిస్ వంటివి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరులు. ఇవి గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు, మెదడు పనితీరుకు, ఎముకల బలానికి తోడ్పడతాయి.

**తేనె:** సహజసిద్ధమైన చక్కెర, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, గొంతు నొప్పిని తగ్గించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది.

**తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

**శక్తిని తక్షణమే అందిస్తుంది:** డ్రై ఫ్రూట్స్, తేనె కార్బోహైడ్రేట్లకు మంచి వనరులు. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేయడానికి ముందు లేదా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు వీటిని తీసుకోవడం చాలా ప్రయోజనకరం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: డ్రై ఫ్రూట్స్‌లోని విటమిన్లు, మినరల్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కలిసి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. తేనె జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడం ద్వారా జీర్ణక్రియను మరింత సులభతరం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్, తేనె మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచడానికి సహాయపడతాయి. విద్యార్థులు, వృద్ధులకు ఇది చాలా ప్రయోజనకరం. ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది: ఖర్జూరం, అంజీర్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడతాయి.

**అలసటను తగ్గిస్తుంది:** శారీరక లేదా మానసిక అలసటతో ఉన్నప్పుడు, తేనెతో కలిపిన డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన స్వీటెనర్: చక్కెర బదులుగా తేనెతో డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల అనవసరమైన క్యాలరీలను తగ్గించుకోవచ్చు. అదే సమయంలో సహజసిద్ధమైన తీపిని ఆస్వాదించవచ్చు.

ఎలా తీసుకోవాలి?

ఒక గిన్నెలో మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్మిస్, అంజీర్, ఖర్జూరం మొదలైనవి) తీసుకుని, వాటిపై ఒకటి లేదా రెండు చెంచాల స్వచ్ఛమైన తేనెను వేసి బాగా కలపండి. ఉదయం అల్పాహారంతో పాటు లేదా సాయంత్రం చిరుతిండిగా వీటిని తీసుకోవచ్చు. పాలు, పెరుగు, ఓట్స్ లేదా సలాడ్‌లలో కూడా వీటిని కలిపి తీసుకోవచ్చు.

**ముఖ్య సూచన:**

అతిగా తినకుండా చూసుకోవాలి. ఎందుకంటే డ్రై ఫ్రూట్స్, తేనె రెండూ క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారాలు. మధుమేహం ఉన్నవారు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. తేనెతో కూడిన డ్రై ఫ్రూట్స్ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.ఈ వార్త మీకు అవగాహన కల్పించడానికి మాత్రమే అందించాం. దీన్ని ఇంటి నివారణలు, సాధారణ సమాచారం కొరకు అందించాం. టీవీ9 దీనిని నిర్ధారించలేదు. మీ ఆరోగ్యం లేదా చర్మానికి సంబంధించి ఏదైనా టిప్స్ పాటించే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.



# దుల్కర్ 'ఆకాశంలో ఒక తార'.. గ్లింప్స్ చూశారా?

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగులో వరస సినిమాలు చేస్తున్నాడు. హీరో రానాతో పాటు 'కాంత' అనే మూవీని నిర్మిస్తున్న దుల్కర్.. అందులో హీరోగానూ చేస్తున్నాడు. 1950-60ల్లో ఓ హీరో-డైరెక్టర్ మధ్య జరిగే ఇగో క్లాష్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో దాన్ని తెరకెక్కిస్తున్నారు. మరోవైపు తెలుగులోనే 'ఆకాశంలో ఒక తార' చిత్రంలోనూ నటిస్తున్నాడు. సోమవారం దుల్కర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ నిర్మిస్తున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాలో దుల్కర్ హీరో కాగా పవన్ సాధినేని దర్శకుడు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు. గ్లింప్స్‌లో అలానే దుల్కర్‌ని ఓ సాధారణ కుర్రాడిగా చూపించారు. బ్యూటీఫుల్ విజువల్స్ కూడా ఉన్నాయి. అయితే ఓ పల్లెటూరికి చెందిన కుర్రాడు.. అంతరిక్షంలోకి వెళ్లాలనే తన కల ఎలా నెరవేర్చుకున్నాడు అనేదే స్టోరీ అని కొన్నాళ్ల క్రితం రూమర్స్ వచ్చాయి. టీజర్, ట్రైలర్ వస్తే ఇది నిజమా కాదా అని తెలుస్తుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు.



# శర్వానంద్ నారి నారి నడుమ మురారి రిలీజయ్యేది ఎప్పుడో?

కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో %బాష్ఘుతీఝు% 36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.



# ఉల్లిపొర లాంటి చీరలో కృతి శెట్టి.. అందంతో చంపకంటున్న ఫ్యాన్స్!

అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన గ్లామర్‌తో చంపేస్తుంది. క్యూట్ క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో ఉన్న అందమైన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. దీంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఉప్పెన సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాలోనే తన అందంతో టాలీవుడ్ ఆడియన్స్ మనసు దోచుకుంది ఈ అమ్మడు. బేబమ్మగా తెలుగు కుర్రకారు డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. ఎంట్రీ ఇవ్వడంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో ఈ అమ్మడుకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. బంగార్రాజు, కస్టడీ, శ్యామ్ సింగ రాయ్, మనమే, ఈ అమ్మాయి గురించి మీకు చెప్పాలి. ది వారియర్, మాచర్ల నియోజక వర్గం వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.  అయితే ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో బంగార్రాజు, ఉప్పెన సినిమాలు బ్లాక్ బస్టర్‌గా నిలవగా మిగితా సినిమాలు మాత్రం అంత బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ముఖ్యంగా చెప్పాలంటే చేసిన ప్రతి సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో ఈ అమ్మడుకు టాలీవుడ్‌లో ఆఫర్స్ రాకపోవడంతో తమిళ్, కన్నడ ఇండస్ట్రీస్ పై కన్నేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం అక్కడ వరస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఓవైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది కృతి. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్ చేస్తూ.. తన అందంతో మతి పోగొడుతుంది. తాజాగా ఈ బ్యూటీ, రెడ్ చీరలో అందంగా రెడీ అయ్యి పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోల్లో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంత క్యూట్‌గా ఉంది.ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఉల్లి పొరలాంటి చీరలో అందాలతో ఆగం చేయకు కృతి అని కొందరు కామెంట్స్ చేస్తే, మరికొందరు మాత్రం, రెడ్ చీరలో చాలా క్యూట్ గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



## విజయ్ దేవరకొండతో ఫ్యాన్స్ మీట్..
## బిర్యానీతో పాటు సెల్ఫీలు

రౌడీబాయ్ విజయ్ దేవరకొండ తన అభిమానులతో కొంత సమయం పాటు సరదాగ గడిపారు. తను నటించిన కొత్త సినిమా కింగ్డమ్ విడుదల సందర్భంగా వారందరినీ కలుసుకున్నారు. అందుకు వేదికగా హైదరాబాద్‌లోని సారథి స్టూడియో నిలిచింది. తమ అభిమాన హీరోను కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో ఎక్కువమంది కాలేజీ విద్యార్థులే పాల్గొన్నారు. వాస్తవంగా ఆయన్ను యూత్ ఎక్కువగా ఇష్టపడుతారని తెలిసిందే. ఈ క్రమంలో విజయ్ కూడా వారిని ఎంతమాత్రం నిరూత్సాహపరచలేదు. అక్కడికి వచ్చిన తన ఫ్యాన్స్ అందరితో ఫోటోలు దిగారు. వారందరూ కూర్చునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా.. చికెన్‌తో పాటు బగారా అన్నం రెడీ చేపించారు. తమ పట్ల విజయ్ చూపిన ప్రేమకు అభిమానులు ఫిదా అయ్యారు. నేడు (జులై 28) కింగ్డమ్ ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్‌లో జరగనుంది. సాయింత్రం 5గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విజయ్ ఫ్యాన్స్ పాల్గొననున్నారు. 'కింగ్‌డమ్' చిత్రం జులై 31న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. 'జెర్సీ' మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. పీరియాడికల్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో ఇప్పటివరకూ కనిపించని వైవిధ్యమైన పాత్రలో, స్పై పోలీస్ ఆఫీసర్‌గా సందడి చేయనున్నారట విజయ్. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్, పాటలకి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ నటించిన ఏ సినిమా ఇప్పటి వరకూ రెండు భాగాలుగా రాలేదు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332